పుండరీకాక్షుడు, దామరాజు.

పంజాబు దురంతములు లేక పాంచాల

పరాభవము : అయిందకముల నాటకము

గుంటూరు, 1921.

Record no. 165

Puṇḍarīkākṣuḍu, Dāmarāju.

Pañjābu Durantamulu Lēka Pāñcāla Parābhavamu : Ayindakamula Nāṭakamu

Guṇṭūru, 1921.

Record no. 165

Bibliographic Record Target

పుండరీకాక్షుడు, దామరాజు.

పంజాబు దురంతములు లేక పాంచాల పరాభవము : అయిందకముల నాటకము / గ్రంథకర్త దామరాజు పుండరీకాక్షుడు.- గుంటూరు : చంద్రికా ముద్రాక్షరశాల, 1921.

(4), 95 p. ;20 cm.

Record no. 165

Puṇḍarīkākṣuḍu, Dāmarāju.

Pañjābu Durantamulu Lēka Pāñcāla Parābhavamu : Ayindakamula Nāṭakamu / Granthakarta Dāmarāju Puṇḍarīkākṣuḍu.- Guṇṭūru : Candrikā Mudrākṣaraśāla, 1921.

(4), 95 p. ;20 cm.

Record no. 165

రాజ్యసోపాన పంక్తి ప్రచురము 3. జ్యేష్ఠమాసము [జూ౯].

పంజాబు దురంతములు

లేక

పాంచాల పరాభవము.

అను

అయిదంకముల నాటకము.

ఇందు సత్యాగ్రహ వ్రతప్రబోధము మొదలు
అమృతసర కాంగ్రెసు సభానంతరము
వరకు రాజకీయచరిత్ర
వర్ణింపఁబడినది.

గ్రంథకర్త.

దామరాజు పుండరీకాక్షుడు.
గుంటూరు.

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.
1921.

[వెల ౦-౧౨-౦

కృతి.

తే॥ గీ॥ దేశసేవా దురంధరోద్రేకులగుచు
ప్రాణముల ధారవోసి స్వర్గమునుగన్న
ఘనులు పాంచాలవీరుల జ్ఞాపకార్థ
మై సమర్పింతు నీగ్రంధమువని వెలయ॥

తొలిపలుకు

పాఠక మహాశయులారా, ఈస్వరాజ్య సంవత్సరమంతయు మాసమున కొక్క గ్రంథముచొప్పున స్వరాజ్యసోపాన ప్రచురముల ప్రకటింపనెంచితనని తమకిదివరకే తెలియును. అందుమూడవ ప్రచురమగు పంజాబు హత్యలనాటకమీ మాసాదియందే వెలువడియుండవలసినది. కాని అచ్చుయిబ్బందులవలన యింతయాలస్యమైనది. సభ్యులు పోషకులుక్షమింప ప్రార్థితులు. పోషకుల జాబితా యింకనుపూర్తిగా తయారుగా నుండుటచే వారి నామము లిందుపేర్కొనలేదు. జూలై మాసమున వెలువడు "సంస్కారిణి" యందుపేర్కొనబడును.

పాంచాలపరాభవము:—ఇందుకల్పితములుగాక నిజవిషయములు వర్ణించబడినవి. ఇందలిప్రతివిషయమును హంటరుకాంగ్రెసు కమిటీల యాధారముపైవ్రాయబడినది. 1919 సంవత్సరములో ఓడ్వ్యయరుగారు పంజాబుగవర్నరుగను ఛెమ్సుఫర్డుప్రభువు వైస్రాయిగను, ఉండిపరిపాలించుచున్నప్పుడు పంజాబులోజరిగిన ఘోరహత్యలలోముఖ్యమైన విషయము లిందువర్ణించబడినవి. అయ్యావి జలియన్ వాలాతోటలోనిహత్యలు ప్రకటించినసందులో నీవైపరీత్యము జాన్సన్ విద్యార్థులకు జేసిన దండగములు పెండ్లియూరేగింపును అరెస్టుచేయుట మున్నగునవి. మొత్తముమీద యీనాటకమును వ్రాయుటచాల కష్టమైనది. ఒకదానితోనొకటి సంబంధములేనివిషయములనుగూర్చి రంగముపై ప్రదర్శనమునకనుకూలముగ జేయుటకొంచెము కష్టమనిపించినది. కాని చేతనైనంతనేర్పుతో గ్రంథమునుపూర్తిజేసితిని లోపములకు క్షమింతురుగాక.

వి. పి. మనియార్డరు ఖర్చులు విపరీతముగానున్నవని యందరికిని దెలియును. కావున సంవత్సరచందాకు 5 లు ఏర్పరచి ప్రతిమాసము సభ్యులకు బుక్కుపోస్టుద్వారా పంపుచున్నాము. దీనివలన చదువరులకు పుస్తకములుచాల చవుకగాలభించును. కావున దేశాభిమానులు భాషాభిమానులు మాకుతగిన ప్రోత్సాహమియ్య ప్రార్థితులు.

ఇట్లువిన్నవించు,
గ్రంథకర్త.

పాంచాలపరాభవము

నాంది

మ॥ వరుసన్ భర్తలనిల్వబెట్టి యెదుటన్ పాంచాలినీడ్పించి య
త్తరుణీరత్నము నేక వస్త్రను వివస్త్రన్ జేయు పాపాత్ములా
కురురాట్సంతతి వంశనాశనము సే గోపాలుడై జేసె ని
త్తతి యాతండె వడిన్ జనించి ధరలో దౌర్జన్యముల్ బాపెడున్॥

చ॥ ధరణి నహింసయన్ పరమధర్మము దెల్పిన బుద్ధదేవుడో
పరమదయా స్వరూపుడు స్వభావమె సత్కృపయైన క్రీస్తువో
సరియగు శాంతమే పురుషజన్మము దాల్చిన గాంధిమూర్తియో
మరియెవరేని సత్వరము మాన్పరె "డయ్యరు"చర్య లిద్ధరన్॥

చ॥ కలుషమడంపగా యుగయుగంబుల ధారుణి జన్మమెత్తిగ
ర్వాలను మదాంధులన్ పొగరుబోతుల రాక్షసజాతినెల్లరన్
కలికము కేనియున్ ధర మిగల్చక ద్రుంచిన దేవదేవు డీ
కలియుగమందు దండగముగన్పడకుండ నశింపజేయుతన్॥

(నాంద్యంతమున నాటకప్రారంభము.)

నాటకమునందు వచ్చు పాత్రలు

పురుషులు.

కృష్ణుడు
గాంధి

సత్యపాల్
కిచ్లూ
ధీరసింగు
వీరలాల్
మదన్‌మోహన్ (బాలుడు)
మంగళీసింగు
ఉత్తమసింగు
ధనశెట్టి
డాబ్ సింగు వగయిరా
} పంజాబుజనులు

ఓడ్వ్యాయ్యర్
డయ్యర్
జాన్సన్
భటులు
} ఆఫీసర్లు

నెహ్రూ
మాలవ్యా
తిలక్
పాల్
జితేంద్రలాల్ బెనర్జీ
షౌకతాలీ
మహమ్మదాలీ
సి. ఆర్. దాస్.
} కాంగ్రెసు నాయకులు

హంటరు, సెటల్‌వ్యాడ్,
జగత్ నారాయణ్ వగయిరా
} విచారణసంఘము

స్త్రీలు

భారతమాత
పాంచాలమాత

ప్రస్తావన.

(ప్రవేశము దేశభక్తుడు, దేశసేవకుడు.)

దే-భ——ఏమండోయ్, ఎంత అన్యాయం జరిగిందో విన్నారా.

దే-సే——ఏమిటండీ?

దే-భ——పాంచాల దేశములో రక్తప్రవాహములు కట్టినవట. స్త్రీలు, పిల్లలు, పిన్నలు పెద్దలు వృద్ధులు- వందలకువందలు, పెట పెట పేల్చి వేయబడిరట.

దే-సే——రామ రామ. గాంధిగారిసత్యాగ్రహవ్రతముమూలకముగా నేనా.

దే-భ——కాదు. కాదు. సత్యాగ్రహవ్రతమును పాంచాల జనులుగూడ నవలంభించిరిగాని, ప్రభుత్వోద్యోగులు తమ దుండగములచే ప్రజలను దౌర్జన్యమునకు పురిగొల్పిరి.

దే-సే——అట్లయిన గాంధిగారి శాంత్యోపదేశము, ఆయన నూతనపథము ప్రజలకు బాగుగా పట్టుపడలేదని యూహింప వచ్చును.

దే-భ——ఇదియే యుద్యమము నారంభించిన సమయ మగుటచే, అక్కడక్కడ కొంచె మల్లరులు జరుగుట సహజమే. అయినను గాంధి మహాత్ముడు పంజాబులో నల్లరుల నాపుటకై బయలు దేరెను. కాని ప్రభుత్వమువారు వారి కట్టి యవకాశమును గలిగించకుండ నాపివేసిరి. ఆయన వెళ్ళియుండిన యెడల తప్పక అల్లరుల నణచి వేసెడివాడే. ఆయన నాటంక పరచుట ప్రభుత్వమువారిది పెద్దలోపమనియే చెప్పవచ్చును.

దే-సే——లోపమేమిటిలెండి "రానున్న వి రాక మానవు, కానున్న వి కాక మానవు" అన్నట్లు కాలప్రవాహంఎలాపోతుందో అలాపోయి తీరవలసినదే. అయితేమరచితి, గాంధిగారిని ప్రభుత్వమువారె లానిర్బంధపరచినారు? వారియాజ్ఞనాతడుల్లంఘించలేదా?

దే-భ——అవును. ఆయనఅట్లేచేసెను. పంజాబునకు పోవుటకయి ఆయన రైలులో యెక్కికూర్చునియుండగా, ఆయనఆయూరు విడిచి కదలకూడదను నిర్బంధమును ప్రభుత్వమువారాయనపై జారీ చేసిరి. అప్పుడాయనఆయుత్తర్వు ప్రకారం రైలుదిగకుండుటచే,

ప్రభుత్వమువారాయనను బలాత్కారముగా దింపనోల్లక, ఆయనకూర్చునియున్న పెట్టెనక్కడవిడచి, మిగతావారైలునుపంపివేసినారు.

దే-సే—భేష్ బాగున్నది. అట్లయినప్రభుత్వమువారాయనకు జంకిరన్నమాటే.

దే-భ—జంకిరన యెందుకనవలెనండి. లేనిపోని కలవరము గలుగునేమోయని ప్రభుత్వమువారు మెలకువగలిగి వర్తించుచుండిరి.

దే-సే—అయితే 'పంజాబు, పంజాబు' అని చెప్పుకుంటాంగదా. అది మనపూర్వులు రాజ్యమేలినప్పుడు ఏదేశమో?

దే-భ—సరిసరి. మీకింకా ఆసంగతి తెలియదూ? పంజాబుదేశమంటే పూర్వము మనపాండవులున్న పాంచాలదేశము. ఆ దేశమును గూర్చి యించుక దెలిపెదను వినుము.

సీ॥ పంచమహానదుల్ ప్్రవహించుచుండ మ
ధ్యనుదనరారు పంజాబుభూమి
పాండవులందగ్రజుండైన ధర్మరా
జేలినయట్టి మహీస్థలంబు
సర్వశ్రీ విక్రమాన్వితుడైన యర్జున
ప్రతిభగాంచిన మహాభాగ్యభూమి
స్త్రీప్రపంచమున కిరీటమై వెలసిన
ద్రౌపదిక్ గన్నధరామతల్లి
తే॥ గీ॥ పిదప రణసింహు (రంజితుసింగు) డేలిన పృధ్వియదియె
హైందవులలోన ధైర్యసాహసములందు
ప్రథములైన సిక్కుల పాడిపంట,
శౌర్యమున కాటపట్టు పంజాబుభూమి॥

మరియు ఆదేశముయొక్క సరిహద్దు లెవ్వియనిన,

సీ॥ ఉత్తరంబుననెంతో యెత్తైన హిమగిరి
పెట్టనిగోడమై పిచ్చువెరిగ,

పశ్చిమ దిశ సింధుప్రాక్ దిశ జమ్నయు
కోటకందకములై కుదిరియుండె,
దక్షిణదిశమేటి ద్వారమోయనసింధు
రజపుత్ర వీరులుగ్రిమునకుండి,
హిందువులును సిక్కులిస్లాములునులోని
వీర సైనికులయి వేచియుండ్రి,
తే॥ గీ॥ ఇట్టి వివిధంబులగు హంగులేర్పడంగ
పుడమి స్వాభావికముగ నేర్పడిన మేటి
దుర్గ మోయన దనరారు దొడ్డభూమి
పేరుపంజాబు దేశమై వెలయుచుండు॥

దే-సే—ఆహాహా! ఎట్టిదేశమునకు నేడగచాట్లు వచ్చినవి. అయితే పర్యవసానమేమయింది.

దే-భ—ఏమయినది— ప్రజల పెక్కుచోట్ల తుపాకులతోను, వాయువిమానముల పైనుండి బాంబులతోను కాల్చివేసిరి. దేశములో సైనికశాసనమును ప్రవేశపెట్టిరి. సైనికశాసనమనగా విచారణలేకయే శిక్షవేయుట. దేశములో ఒక పెద్ద, చిన్న; మర్యాదస్థుడు, అమర్యాదస్థుడు అనే వ్యత్యాసములేకుండా అందరినిఅవమానపరచిరి.

దే-సే—దీనికిఅంతకును కారణము ఓడ్వాయర్ గారి పరిపాలనమేనా?

దే-భ—అవును. ఓడ్వాయర్ గారికితోడు, డయ్యర్ అనే. జనరల్ (సేనానాయకుడు) ఒకడుదొరికెను. ఈడయ్యర్ ద్వయముచేరి దేశమును మలమల మాడ్చివేసిరి.

దే-సే—ఈవిషయము సత్యప్రభుత్వమని పైకిజెప్పుకొను బ్రిటీషు రాజ్యమువారి ప్రఖ్యాతికి భంగకరముగాదా?

దే-సే—అవును, ఈ హత్యలవలన మనకు గలిగిన లాభమదియే! ప్రపంచమంతా బ్రిటీషువారుగూడ నిట్టిఘోరకృత్యమొనరించిరని వ్యాపించి పోయింది. అందువలన మనరాజ్యమువారి

వ్వుడు న్యాయము జేసినట్లు జూపించుటకై యీహత్యలనువిచారించుటకు హాంటరుసంఘము, (అనగా ఆవిచారణసంఘమునకు హాంటరుఅధ్యక్షుడు) అనునొకన్యాయవిచారణ సంఘమును ఏర్పరచిరి.

దే-సే——అసంఘమేమిచేసినది?

దే-భ——అదంతా చాలాగంద్రగోళం వున్నదిలెండి. ఇప్పుడుచెప్పితే తెమలదు. అసంఘములో మన ప్రతినిధులు లేరు. మన కాంగ్రెసువారు ఇంకొక సంఘము నేర్పరచిరి. ఈ రెండు సంఘముల విచారణవలన సంగతులన్ని యిప్పుడు బయటికి వచ్చినవి. ఆవిషయము లన్నిటిని తెలిసికొనునెడ కంటినీరు కాల్వలుగట్టక తప్పదు.

దే-సే——మిత్రమా, అవిశేషములన్నియు సమగ్రముగా దెలిసికొనవలయునని నాకు చాల కుతూహలముగా నున్నది. ఉపాయమెట్లో యోజింపవా?

దే-భ——ఉపాయమేమున్నది. ఈవిషయములన్నీ యీరాత్రినాటక ప్రదర్శనమున విపులముగా జూపింతురు. మనమక్కడికేగితిమేని విషయము లన్నియు తేట తెల్లమగును.

దే-సే——ఏమినాటకము?

దే-భ——"పాంచాలపరాభవ" మనునాటకము.

దే-సే——ఇంతత్వరలో దానిని నాటకముగా వ్రాసినగ్రంథకర్తయెవరు?

దే-భ——వారిపేరు మీరిదివరకు వినియేయుందురు. స్వరాజ్యసోపానము, గాంధిమహాబాదయము, గాంధివిజయము, అనునాటకములు వ్రాసిన గుంటూరు వాస్తవ్యులగు దామరాజు పుండరీకాక్షుడుగారు.

దే-సే——ఓహో వారినాటకమైనయెడల తప్పక చూచితీరవలసినదే. త్వరగాబోవుదము రమ్ము.

పాంచాల పరాభవము

అను

పంజాబు హత్యలు

ప్రథమాంకము.

(1 రంగము)

(ప్రవేశము భారతమాత)

కీర్తన—రాగం. ఆనందభైరవి—ఆటతాళం.

భా. మా॥

1 వినుడయ్య జనులారా, వినుపింతునాదీన చరితమువింతగా
ఘనులు భూరియశోబలాఢ్యులు తనయులెందరొ నాకుగల్గియు,
ననవరతమిపుడన్యులకు దాస్యము నుసేయగ వలసి
వచ్చెను॥ వినుడయ్య॥

2 వీరపురుషులు పిరికివారును ధీరజనులాధారహీనులు,
శూరులగువారిపుడు దాసులుగాగ మారిరిచిత్రమేమో॥ విను॥

3 పాడిపంటలకునిక్కపట్టయి, పరువుమర్యాదలకు తావయి,
పేరుప్రఖ్యాతులనుబడసిన వీరిమాతనుదారశీలను॥ వినుడయ్య॥

4 విలువగల ముత్తెములజలధిని; వజ్రవైఢూర్యముల వసుధను,
ఘనముగాకనకాది లోహపుగనిని నేనే॥ వినుడయ్య॥

5 సకలసౌభాగ్యములుపోయెను, సౌఖ్యమెల్లను సన్నగిల్లెను,
స్వాతంత్ర్యంబనలేదు॥ వినుడయ్య॥

6 శూరులగు రాజాధిరాజులు శూన్యమైరిం గ్లీషువారి
బారి జిక్కితి భారమయయో॥ వినుడయ్యా॥
7 వాక్స్వాతంత్ర్యంబు లేదు, వ్రాఁతస్వేచ్ఛయు మొదలె లేదు;
పైన "రౌలతుబిల్లు" బాధ॥ వినుడయ్యా॥
8 ఆయుధంబులనంటరాదట, హాయిగా విహరింపరాదట
చేయు పనులన్నిటిని వారికి, చెప్పి చేయగవలయునంట॥
వినుడయ్యా జనులారా, వినుపింతు నాదీన చరితము వింతగా॥ విను॥

కటకటా, భారతమాతనై ప్రఖ్యాతిగాంచిన నాకెట్టియగచాట్లు వాటిల్లినవి.

ఉ॥ ఎంతటిసౌఖ్యసంపద, యదెంతటి భోగమొ, యెంత స్వేచ్ఛయో
యెంత సమస్త సస్యఫల వృక్షసమృద్ధియొ, యెంతకీర్తియో
యెంతటిధీరనందనులొ, యెట్టిపతివ్రతలైనబిడ్డలో!
అంతయునంతమయ్యెఁగద నయ్యయొనాదు దరిద్రమే మొకో॥

సీ॥ ఎచ్చోటఁ జూచిన ముచ్చటల్ మురిపించు
ఫలసస్యములచేను పాడుపడియె
ఎందుఁ గాంచిన ధీరనందనుల్ విహరించు
నారామమిపుడు దాస్యమునఁబడియె
ఏ వాడనరసిన ఋషివరుల్ నివసించు
వనములిప్పుడు బట్టబయలులయ్యె
ఏ ప్రాంతమునఁ గన్న నెల్లజాతులముత్య
ముల నీను శ్రీరాద్ధిచలనమొందె
తే॥ గీ॥ కనకవర్షంబు గురియుమేఘంబు చెదిరె,
కోర్కెలీడేర్చు గోవిప్డు గూలిపోయె,
ఆరయ దేవేంద్రుస్వర్గమే నరకమయ్యె
కటకట, భారతమాత నిక్కైతినహహా! ॥

సీ॥ ప్రహ్లాదనారదభక్తాగ్రగణ్యుల
వ్యాసవాల్మీకాది పరమమునుల,

వీరాంజనేయుండు భీష్మభీమార్జున
రాధేయుడాదిగా యోధజనుల,
అల రామకృష్ణులు నలహరిశ్చంద్రులు
ధర్మనందనుఁడాది ధరణిపతుల,
సావిత్రిపాంచాలి, చంద్రమతీసీత
లల యరుంధతి దమయంతి మొదలు
తే॥ గీ॥ గాఁగల పతివ్రతారత్నగణము, పిదప
చంద్రగుప్తుఁడశోకాది సత్సుతులను
నేటితిలకుగాంధుల బోలు మేటిసుతుల
బడసి, నేడిట్టి హైన్యంబుపాలబడితి॥

నాయవస్థకు నేను చింతించెదనా, లేక నాతనయులనుగూర్చి విచారింతునా,

సీ॥ కూడుగుడ్డలు లేక కొడుకు "లల్లో లక్ష్మ
ణా" యని పెనురొదల్ సేయుచుండ్రి
ధీరపూర్షులు తమ బీరంబువిడనాడి
దాసోహమను నీచదాసులైరి
పటుపరాక్రమమున వసుధ రాజ్యంబేలు
రాజులీనాడు తరాజులైరి
స్వాతంత్ర్యశూరులై సౌఖ్యంబనుభవించు
భూజనుల్ నేడెంతో వాజలైరి
తే॥ గీ॥ నాటియౌన్నత్య మానాటిమేటితనము,
నాటిసౌభాగ్య సంపదల్ నాటిసుఖము,
నాటిప్రాముఖ్యతయు, నాటి సాటిలేని
తనము, గోల్పోతినకటా! దైవమాయ॥

నాస్థితియెంత హీనముగానున్నను, కడుపులో కాళ్ళు బెట్టుకొని పడుకుందమనిన, నాపుత్రులకును నాకును ఋణముతీరు రోజులు వచ్చినవి.

సీ॥ నాలోకమాన్యుండు నను బాసియెన్నేండ్లో
చెరసాలవాసంబు చేసివచ్చె
నామహాత్ముఁడు గాంధి నను వీడి దక్షిణా
ఫ్రికకేగి పలుబాములకును జిక్కె
నాధీర లజపతి యాధారుణిఁ వీడి
పరభూములను జేరవలసివచ్చె
నాబెబ్బులుల జంట నాషౌకతాలీ మ
హమ్మదాలీల్ చెరయందెగలరు
తే॥ గీ॥ నాదుప్రియపుత్రుడరవిందునన్ను వీడి
యడవులను జేరె, నయ్యయో! యన్యులింక
నెందరో దిక్కులేకుండ గుందుచుండి
రక్కటా దైవమా, బ్రోవవయ్య వేగ॥

ఆహా! దైవమా! హా! దీనరక్షకా! హా! జగన్నాథా నాయందు దయలేదా! నాపుత్రుల గాపాడరావా! నన్నీ కష్టసాగరమునుండి గడతేర్చవా!

(అని మూర్ఛిల్లును.)

(ప్రవేశము గాంధి)

గాం:—

ఆహా, యేమిది, భరతమాత దుఃఖించుచున్నట్లున్నది. తనయులమిందరముండియు జనని సంతాపమును దీర్పలేక యనాథలమై యుంటిమిగదా. తల్లీ, తల్లీ, నీపుత్రుడనగు నన్నరసి నాకుదీవెనలిమ్ము.

శా॥ శోకింపన్ వలదమ్మ నీతనయు నన్ జూడంగదే యింతగా
మాకై గుందుట పాడిగాదు, వినుమమ్మా మాదుప్రాణంబులే
నీకై గాక మరేమిసేయుటకు, మన్నింపంగదోయమ్మ నీ
కీకష్టంబులు గల్గ జూచుచును మేమిన్నాళ్లునున్నందుకై॥

(భరతమాత లేచి పుత్రుని కౌగలించుకొని)

భ. మా.—తనయా!

తే॥ గీ॥ మనుజు కష్టమై కొనప్రాణమునను బ్రతుకు
రోగి సంజీవినొక్కింత త్రాగిబ్రతుకు
విధముగా నీదురాక నావెడలుచున్న
యాత్మగౌరవమను ప్రాణమాపె తనయ॥

మరియు,

తే॥ గీ॥ మండుటెండకు మలమల మాడిపోయి
చేవజచ్చియు తడిలేక క్షీణమొందు
మొండిమోడులు తొలివాన ముదముగూర్చు
నట్లు నీరాక నాకెంతొ హర్షమిచ్చె!

తనయా! దక్షిణాఫ్రికాయందు నీసోదరుల యిక్కట్లదీర్చివచ్చినందుకై చాలసంతోషించితిని. ఇక నీ స్వదేశముననున్న నీముప్పది మూడుకోట్ల సోదరుల దాస్యవిముక్తి కేదేని యొక దారి విచారించెదవని నాకోరిక.

గాం.—అమ్మా! నీయనుగ్రహమున్నచో నేనాపనికే పూనుకొని యుంటిని. క్రొత్తగావిచారింపవలసిన దారియేమున్నది. మనకు దౌర్జన్యమార్గము నిషేధమని నీకు చెప్పనక్కరలేదు. ఇక మిగిలినది శాంతిమార్గము. ఈశాంతిమార్గమే మన సాంప్రదాయమునకు సరిపడినది. దీనినే నేను సత్యాగ్రహవ్రతమని పిలుచుచుంటిని. ఈవ్రతమెట్టిదనిన,

సీ॥ తండ్రి యాజ్ఞను మీరి తనయుండు ప్రహ్లాదు
డంతరాత్మను నమ్మి యనఘుడయ్యె
* ధర్మవర్తనముకై తన పతిన్ విడనాడి
జగతి తారాబాయి సాధ్వియయ్యె

* తారాబాయిని తనభర్త పలుబాధలపెట్టినను ఓర్చుకొని తన యంతరాత్మకు సూటిగా సంచరించెను. అందువలన గలిగిన భర్తతో వెడబాటును, తదితర

* తన యంతరాత్మ యొప్పని శాసనముల ను
లంఘించి "డేనియల్" సరసుడయ్యె
† న్యాయబోధనము మానక "సోక్రటీస్" తన
ప్రాణంబులర్పించి పరముడయ్యె

తే॥ గీ॥ వరుస సత్పుత్రి, సత్సతీ, వరపురుషులు
ధరణి సత్యాగ్రహవ్రతాదర్శకులయి
ఖ్యాతిగన్నారు వారిమార్గంబె యవని
రాజమార్గంబు హైందవ నైజమునకు॥

వీరియందలియందును తమతమ విరోధులపట్ల ద్వేషభావము లేనేలేదు. ఇదియే సత్యాగ్రహవ్రత రహస్యమైయున్నది. ఆధర్మవ్రతముయొక్క ప్రధానసూత్రము లెవ్వియనిన,

తే॥ గీ॥ వైరిపట్లను ద్వేషభావంబు తప్పు
ప్రాణమేగిన దౌర్జన్యమూనరాదు
ఓపికను కష్టములన్ని నైపవలయు
ప్రేమచేనెల్ల సాధింప నీమమవని॥

మరియు,

తే॥ గీ॥ ఆయుధములులే వీధర్మయాంలమందు
ఆత్మశక్తియే యాధారమై వెలుంగు,
వైరి ప్రతికూలమభివృద్ధి పరచుకొలది
విజయ మభివృద్ధిగాంచుటే నిజముసుమ్ము॥

మరియు,

కష్టములను ధైర్యముతో నెదుర్కొనెను. * డేనియల్ అనునతడు పరిష్యాదేశమువారి నిర్బంధచట్టముల నుల్లంఘించి వారి శిక్షకు పాత్రుడయ్యెను. † సోక్రటీస్ ఋషివంటివాడు. ఆయన అథీనియన్ దేశస్థులకు జేయుచున్న న్యాయ, సత్యబోధనములు విడువక, వారిచే మరణించెను. వీరందరును తమ తమ యంతరాత్మల ననుసరించి వర్తించి అందువలన గలుగు కష్టములను సైచిరి. ఇదియే సత్యాగ్రహ వ్రతము.

తే॥ గీ॥ ధర్మసమరంబుబోలు సత్యాగ్రహంబు
దాన నపజయ మనుమాటగానరాదు
రణమునన్ జచ్చునెడల స్వర్గములభించు
వైరిచెరబెట్టి దివికేగుద్వారమబ్బు॥

ఇట్టి పవిత్రవంతమైనటువంటి,

చ॥ వ్రతమొనడాచరించినను పానికివైరికి నాత్మశుద్ధి, సం
తతపరిశుభ్రజీవనము, దాస్యవిముక్తి, స్వరాజ్యసిద్ధి యు
త్యతులితశీఘ్రకాలమున నబ్బెడు, నాత్మబలంబభివృద్ధియౌ, నహం
కృతినశియించు మోక్షమును గెల్తురు నిశ్చయమమ్మమాతరో॥

కావున అట్టి పరమపవిత్రవంతమైన యీసత్యాగ్రహ వ్రత ధర్మమును, ప్రస్తుతదేశీయ రాజకీయ పరిస్థితులం దుపయోగింప దల పెట్టితిని. ప్రభుత్వమువారి నిరంకుశ పరిపాలనను తుది ముట్టించగల దియు మనసాంప్రదాయమునకు తగినదియు నగు దివ్యాయుధ మీ సత్యాగ్రహవ్రతమే యని నేను గట్టిగానమ్మి యీధర్మమును దేశమున ప్రవేశ పెట్టుచున్నాను. ఇటీవల ప్రభుత్వమువారు ఆసేతుహిమాచలపర్యంతము వద్దు మొర్రోయని కొట్టుకొనుచుండగా, రౌలతు శాసనమను క్రూర చట్టము నొకదానిని ప్రవేశబెట్టిరి. ఆశాసనమును గూర్చి వినుటతోడనే నాహృదయము దహించుకొని పోయినది. ఈచట్టమునుగూర్చి విచారించినయెడల,

ఉ॥ మానవజాతికెల్ల నవమానకరంబగు శాసనంబిలన్.
మానవులుండు దేశముల మధ్యము నెన్న డెఱుంగమిప్పుడెం
దేనియుజూడలేదు, మనకేయిదిజన్మముదాల్చినట్టు నే
డీనవచట్టమొక్కటుదయించెను రౌలతుపేరగంటిరే॥

కావున తల్లీ! నీసెలవిచ్చెదవేని, నా భారతసోదరు లందరికిని యీనూతన రహస్యంబు వెదజల్లి మోక్షసౌధంబు జేరునట్లు జేసెదను. సత్వరము సెలవిచ్చిన నాకార్యమున కింకగడంగెదను.

భా-మా—తనయా, నీనూతనోద్యమ మెంతయు పవిత్రవంతముగను, మోక్షసాధకముగను నున్నది. నీవీపనికిగడంగి నాకత్యంత ముదముచేకూర్చితివి.

చ॥ జయమగు గాంధిపుత్ర, యికసంతత దిగ్విజయంబునీకు, ని
శ్చయముగ కోర్కులన్నికొనసాగ, బ్రియత్నఫలంబుదక్కు సం
దియములు వేయియేటి కరుదెంచె శుభప్రదమైనకాల మెం
తయు సుఖజీవనంబమరు దాస్యవిముక్తియు గల్గునిద్ధరన్.

గాం—మాతా, నామనవి నంగీకరించి నాకుదీవనలొసంగితివి గాన నేనిక సెలవుగైకొనెద.

(నిష్క్రమించును.)

[తెరపడును.]

రెండవరంగము

(చాటింపు)

ఈరోజు అనగా 6–4–1919 తేదీ మహాత్మాగాంధిగారిచేనియమింపబడిన సత్యాగ్రహ దినముకాబట్టి, అందరు ఉపవాసములుచేసి అన్నివిధములైన పనులుమానుకొని కొట్లన్నియు మూసివేసి సాయంకాలం మైదానంలో జరుగనున్న మహాసభకు రావలసిందోహోయ్

(అని రెండుసార్లు చాటించి నిష్క్రమించును.)

(ప్రవేశము ధీరసింగు.)

ధీర—ఎంతఘోరమెంతఘోరము! Na appeal-NaDalil-NaVakil (నాఅప్పీల్-నాడలీల్-నావకీల్) అప్పీల్లేదు. విచారణలేదు. ప్లీడరులేదు. ఇదెక్కడిఘోరము! మేముమనుష్యుల మనుకొన్నారో ద్విపాద పశువుల మనుకొన్నారో. పశువులకుగూడ యింతవిపరీతం యెక్కడాలేదు.

(ప్రవేశం-వీరలాల్ గారు)

వీర—ఏమిటో ఆలోచిస్తున్నారు ధీరసింగుగారు?

ధీర—ఈఘోరకలివిన్నారా వీరలాల్ గారు?

వీర—ఏది రౌలత్ చట్టమేనా?

ధీర—ఏదోఒకపాడు చట్టములెండి. అదేమీరు దానిసంగతి పూర్తిగా గ్రహించారూ?

వీర—ఇంకా గ్రహించేదేమున్నది. నాఅప్పీల్ నాడలీల్. నావకీల్ కట్టి, కొట్టి, తెచ్చి, అన్నట్లు మూడుమాటలే. అయితే దీనికీ రౌలతుశాసనమని పేరెందుకువచ్చిందో.

ధీర—ఈశాసనము రౌలట్ దొరగారి యాజమాన్యముక్రింద యేర్పడిన సంఘమువారిచే తయారుకాబడినది. అందుచేత ఆదొరగారి నామము ననుసరించి యీపేరువచ్చింది.

ధీర—ఆయనకట్టుకొన్నదేనా యీపుణ్యం? అయితే మీరీరోజు ఉపవాసమేనా?

వీర—ఆ-ఈరోజుమట్టుకు పచ్చిగంగయినా పుచ్చుకొన దలచుకొనలేదు. నేనేమిటిలెండి, మాయింట్లోఆడవాళ్ళూ పిల్లలుగూడ ఉపవాసమే. సాయింత్రం సభపూర్తిగావాలి, యింటికిపోయి స్నానంచేసి భోంచెయ్యాలి. మీరుభోంచేశారా, ఉపవాసమేనా?

ధీర—ఏదోయథాశక్తి యన్నట్లు ఈకాస్తకులోపించటం. ఎందుకని నేనూ ఉపవాసమేయున్నాను. అయితే బజారులో కొట్లేమైనామూసారేమో!

వీర—ఒక్కకొట్టైన తెరచిలేదు. కానీనిప్పైటగూడ యివ్వాళదొరకలేదు. ఆఖరుకు బాడిగబండ్లుగూడ కనబడటంలేదు. (Factory) ఫాక్టరీలన్ని యివ్వాళ మూలపడ్డాయి. కూలీలు నాలీలు అందరుయివ్వాళమజ్దూర్ అన్నట్లుపను లేమిముట్టుకొనటంలేదు.

ధీర—అయితే వీరలాల్ గారూ, ఇదంతా బాగానేఉన్నది. మనమందరము గాంధిగారు చెప్పినట్లు నడుచుకొంటున్నాము. అయితే యిలాచేయటంవల్ల ప్రభుత్వం లొంగుతుందనియా మీ యభిప్రాయము.

వీర—అదితరువాతసంగతి ముందుమనము పదిమందిమీగలసి యేకగ్రీవముగా మనయభిప్రాయమును దెలియపరచటం కావలసింది. ఇలా దేశమంతా ఒకేమోస్తరుగా చేసెనేని ప్రభుత్వంవారికి కదలికగలుగక మానదు. అదీగాక మహాత్మాగాంధి ఋషివంటివాడుగావున ఆయనసలహా ననుసరించి వర్తించుటయే మన కర్తవ్యము. ఈప్రకారం దేశమంతా చేయుటవలన ఒకవిధమైన కట్టుకూడా యేర్పడుతుంది.

(ప్రవేశం-కూలివాడు)

ధీర—(నెమ్మదిగా) ఇడుగో కూలివాడొకడు వస్తున్నాడు వీడేమంటాడో అడుగుదాముండండి— అరే, అబ్బీ, మాయింట్లో కాస్త కూలిపనివున్నది. యివ్వాళవస్తావ

కూలి—బాబూ, యియ్యాళ మేమెవ్వరము పనులు చెయ్యామండీ సెలవిస్తే రేపొస్తా బాబయ్యా,

వీర—ఇవ్వాళేందుకు పని చెయ్యవురా

కూలి—మనగాంధి దేవుడు వద్దన్నారని చాటించారుగదండీ— తమరిన లేద్దు బాబూ ?

ధీర—ఎందుకువద్దన్నారో యేమో నీకు తెలుసా ?

కూలి—ఏమో బాబూ మాకుఒక్కటి మ్మాటుకు తెలుసు మనప్రభుత్తం వోళ్ళు మనకన్నాలం చేస్తున్నారని మేమందరము కరువుతో సచ్చిపోతుండగా వాళ్ళోళ్ళందరు బిసబండ్లెక్కి— ఋరుక్రినమా నెత్తిమీదుగా పోతుంటారని మాకు తెలుసు బాబయ్యా. ఇదిట్లా వుండగా నలుగురుకలశి గోడ్డుమీద మాట్లాడితే పట్టు

కుపోతారంటా ఇదోటి కొత్తగా వచ్చిపడ్డది బాబూ, ఇపరీతం

ధీర—అయితే నీవీవేళ పనిమాస్తే నీకివ్వన్ని పోతవా ?

కూలి—ఏమో బాబూ ఇన్నాళ్ళకు మాపాలిటి దేవుడాలె ఆమహాత్ముడు ఎచ్చి చెప్పాడు అయినేమాకుదిక్కు— ఇదివరకునేటాలుదేశములో మేమంతా సచ్చిపోతుంటే మమ్మాల్ని బతికించింది ఈమహాత్ముడే బాబయ్యా—

ధీర—పోనీ యివ్వాళ యింకొక పావలాడబ్బులు యెక్కువయిస్తాం రద్దూ

కూలి—రామ రామ- పావలాగాదు మీరెయ్యి వరాలిచ్చినా మేమియ్యాల పనులంటుకోము బాబూ సెలవియ్యండి పోతుండా

(నిష్క్రమించును)

వీర—చూచినారా వాండ్ళపట్టుదల ! ప్రజలేయింత పట్టుదలతో నుంటే యెవరాపుతారీ ప్రవాహాన్ని?

ధీర—అడుగో— ఆ ఆడమనిషినిగూడ అడుగుదాం ఉండండి

(ప్రవేశము-స్త్రీ. గంప యెత్తుకొని)

ఏమిటమ్మీ అవి ?

స్త్రీ—వంకాయలు నాయనా.

ధీర—ఎలా యిస్తున్నావు ?

స్త్రీ—యియ్యాళ అమ్మటం లేదండీ, అయ్యా. తిరిగి యింటికి పోతుండా.

వీర—ఎందుచేతనమ్మా?

స్త్రీ—ఇయ్యాళ మన ప్రభుత్వమోడిమీద దేశమంతా కట్టుకట్టింటంటగా. అందుకోసం ఇయ్యాళ పనులన్నీ మానుకొని, ఉపోసాలు చేస్తుండారని చాటింపుచేశారు.

(అనిపోవును.)

వీర—చూచారూ, ఆడవాంళ్ళుకూడ యెంతపట్టుదలతో నున్నారో.
దేశభక్తి గాంధిగారిమీద అభిమానం అలావున్నది దేశంలో.
అదుగో చూడండి బళ్ళో పిల్లలంతా యింళ్ళకు పోతున్నారు.

(ప్రవేశం - బాలురు.)

బాలురు—వందేమాతరం— గాంధిమహాత్మకు జేయ్— స్వరాజ్ కీజేయ్.

ధీర—అబ్బాయి, ఎక్కడికి పోతున్నారు.

(అని అడుగును.)

బాలురు—(అందరుకలసి) "గాంధిమహాత్మకు జేయ్" సాయంత్రం మీటింగు దగ్గరకుగండి, అన్ని సంగతులు చెపుతారు.

(అని నిష్క్రమింతురు)

వీర—భేష్ బాగున్నది. యీపట్టుదల, యీదేశభక్తిచూస్తే యెక్కడ లేని పరమానందం వస్తున్నది. చివరకు పరమేశ్వరుడేమిచేయ నున్నాడో యేమోగాని కాలంమట్టుకు మారిపోతున్నది ఇక మనము పోదాంరండి. భజన ప్రయత్నం చేసికొని సభకుపోదాం.

(అని నిష్క్రమింతురు.)

పాంచాలపరాభవము

ద్వితీయాంకము.

1 రంగము.

ఓడ్వయర్ పరిపాలన.

[జానెడుపొడుగు చుట్టనోట్లో పెట్టుకొని ఓడ్వయర్ వేదికపైన నుండును: పోలీసు కమీషనర్లు-ఆఫీసరులు- సైనికోద్యోగులు- భటులు వగయిరాగూర్చుండుదురు. వారిలో డయ్యరు జానరులుగూడ నుందురు.]

ఓడ్వ—భటులారా! హ్రస్వలిపి విలేఖకుని బిలచి (Shorthand Writer) నిన్నటిసభా విశేషములెవ్వియో దెలిసికొనుడు.

భటుడు— చిత్తము (అని వెడలును.)

ఓడ్వ—ఈదేశీయు లనాగరికులని మనవారు నవ్వినట్లే వీరుచేయుపనులు గూడ పిచ్చిపిచ్చిగానున్నవి. ఈయుపవాసములు, భజనలు, సభలు, ఉపన్యాసములు ఏమిచేయగలవనియో వారితలంపు (అని పకపకనవ్వుచుండగా)

[ప్రవేశము హ్ర. లి. విలేఖకుడు]

హ్ర-లి-వి—గుడ్ మార్నింగుసార్ (అనిసలాంచేసి నిలువబడును.)

ఓడ్వ—నిన్నటిసభా విశేషములున్నవియున్నట్లు విపులముగా దెలుపుము.

హ్ర-లి-వి—(నన్నటిపొడుగు పుస్తకమును దెరచి)

అయ్యా, ప్రజలయుత్సాహమునకు మేర లేకున్నది. ఈకోలాహలమునుజూచి యెట్టివారికినిమనసుకరుగక మానదు. నిన్న అమృతసరములో జరిగినమీటింగుకు మేళతాళములతో మహాత్మాగాంధిగారి

పటము నూరేగించుచు, భజనలసేయుచు, జేయ్ శబ్దములు మిన్నంట 50, 000, యేబదివేలమంది జనమునకు పైగావచ్చిరి.

డ—ఎవరి యధ్యక్షతక్రింద సభజరిగినది?

క్లు-లి-వి—బహ్రిల్ ఇస్లామ్‌ఖాను గారి అధ్యక్షతక్రింద.

ఓడ్వ—(పకపకనవ్వుచు, వీరందరుకలిసి రౌలతుబిల్లు తీసివేయమని తీర్మానించిరి గాబోలు! (What madness!) ఏమివీరిపిచ్చి! (అని మరల పకపకనవ్వుచున్నాడు.)

క్లు-లి-వి—అదొక్కటేగాదు. సత్యపాల్ కిచ్లూగార్ల నిర్బంధమును వెంటనే తొలగింపవలయుననియు, అరెస్టుచేయబడిన పండిత్ కోటుమాల్, పండిట్ దీనానాద్ మొదలగువారిని తక్షణమే విడుదలచేయువలయు ననియు, రౌలతు శాసనమును రద్దు పరచవలయుననియు మహాత్మాగాంధిగారి సత్యాగ్రహదీక్షచా రెల్లరవలంబింతురనియు తీర్మానించిరి. అనేకులుచాల తీవ్రముగా నుపన్యసించిరి. అందు అగ్రాసనాధిపతిగారి ఆఖరు ప్రబోధమిది" "గాంధిమహాత్ముని హితవాక్యములెల్లరు నాలింపుడు—దౌర్జన్యమును అసూయను మరచిపొండుఅన్యాయముఅసత్యము నశించును. సత్యమున్యాయము జయించును అల్లరిచేయవద్దు సత్యాగ్రహవ్రత మవలంబింపుడు,"

ఓడ్వ—(మరల పకపక నవ్వుచు.)
నేను హిందూదేశము నందలి అన్నిజాతులవారిని, అన్నిరాష్ట్రములవారిని యెరుగుదును. అందరికన్నను పంజాబు దేశీయుల ఆధిక్యతనుగూడ నేనెరుంగుదును. శౌర్యసాహసములందును, సత్యవర్తనమునందును, స్వాతంత్ర్యాభిలాషయందును, రాజభక్తియందును వారికి సాటివచ్చువారు లేరు. కాని యీరాష్ట్ర ప్రభుత్వమువారు ఏవిధమైన యల్లరులను, ప్రజాశాంతికి భంగకరమైన ఆందోళనలను సాగనీయరు. ప్రభుత్వము ఘోర

సంగ్రామములో మునిగియున్న యీసమయమున, దేశమునం దెట్టి యల్లరులును కల్లోలములును ఉండకూడదు. కావున హిందూదేశసంరక్షణ చట్టము ననుసరించి, ఆందోళనాపరులగు వారి నందరిని తగువిధమున శిక్షించితిమి. మహామహా బలవద్విరోధులనుగూడ నుక్కడంచిన యీబ్రిటీషు ప్రభుత్వమున కీయాందోళనాపరులొక లెక్కయేకాదు. దేశములోని యజ్ఞానులును, పసిపాపలును, ఏమితెలియని వారును, ఈ యాందోళనా పరుల చేతులలో బడకుండ గాపాడు బాధ్యత ప్రభుత్వమునందున్నది. కాబట్టి యేవిధమైనటువంటి యీ రాజకీయాందోళనలలో సంబంధము గలవారి నందరిని జాగ్రత్తగా నుంచవలయునని హెచ్చరించుచున్నాము. ఇంతకన్న దేశములో నెట్టి నిర్బంధములను ప్రవేశపెట్ట దలచుకొనలేదు. ప్రజాశాంతి కవసరమగు నిర్బంధములు మాత్రమే ప్రయోగింపబడును. ఈయాందోళనాపరు లూరకయరచుచుండే గాని ప్రజలకు వీరిమీద విశ్వాసమంతగా లేదని నేనెరుగుదును. రౌలతుశాసనమునుగూర్చి లేనిపోని వదంతులు కల్పించిప్రజలలో దురభిప్రాయములను కలిగించుచున్నారు. రౌలతుశాసనము నిరపాయకరమయినది. అయ్యది ప్రజాక్షేమమునకే వినియోగింపబడును.

మిత్రులారా! ఈవిషయముల కేమిగాని, యుద్ధఋణము విషయములోను యుద్ధసైనికులగూర్చు విషయములోను మన మింకయు హెచ్చుప్రయత్నములు సేయవలయును. ఈవిషయములో డిప్యూటీకమీషనర్లు, శ్రద్ధపుచ్చుకొనవలయును.

౧-క—ఈదేశములోని ధనికులగువారందరికి సమన్లు చేయించినాము. ఇన్‌కంటాక్సు (రాబడిపన్ను) వేయింతుమని బెదరించియు, తీసివేయింతుమని ఆశబెట్టియు, క్రిమినల్ కేసులలో జాగ్రత్తగా

నుండుడని భీతిగొల్పియు, ప్రజలలో డబ్బు తీయుచున్నాము. జీతములధికముగా నిత్తుమని యాశబెట్టియు, సౌఖ్యముగాజీవించు సదుపాయము లేర్పరుతుమని జెప్పియు సైనికభటులను ప్రతి రోజుకూర్చుచున్నాము; సహాయముచేయించినవారు కొందరు మీ దర్శనమునకై యిప్పుడే వచ్చెదరు

ఓడ్వ—మీరుచేయు పనులన్నియు చాలబాగున్నవి. అంతేగాక యింకనుకొన్ని యుపాయము లుపయోగించవలయును

తే॥ గీ॥ బిరుదముల యాశబెట్టి కొందరిని, నౌక
రీలొసంగెద మని కొందరిని ప్రియమున
విందులకు బిల్చి మెప్పుగావించికొంత
మందిని, యటుపై తీయనిమాటలాడి
కొందరిని, బెదరింపుల కొంతమంది
పలువిధంబుల వలలలోఁ బట్టుడయ్య॥

మరియు ననేక విధంబుల ధనమును, మనుష్యులను రాబట్టవలయును. ఆందోళనంతయు నణచివేయవలయును. అజ్ఞానులగు ప్రజలకు రాజభక్తిని నేర్పవలయును.

భటుడు—అయ్యా, తమదర్శనమునకై ధనశెట్టి వచ్చియున్నాడు.

ఓడ్వ—తక్షణం లోనికి గొనిరమ్ము.

(ప్రవేశము ధనశెట్టి రూపాయల మూటతో)

ధన—(తనలో) బాబూ మావర్తకులమీద పడ్డదిపిడుగు. 24 గంటలలో హాజరుగమ్మని నోటీసు రాకపోతేయేమో—వస్తేడబ్బు కుమ్మరించాలె. ఇట్లావున్నది మాబ్రతుకు (ప్రకాశముగా) మహాప్రభో, దండాలు దండాలు.

ఓడ్వ—ఏమయ్యా, నీకేమాత్రంఆదాయీయేడు. గవర్నమెంటు వారు నీమీద యీయేడు స్పెషల్ గా దయచూపించుచున్నారు.

ధ—అయ్యా చిత్తము చిత్తము(అనిచేతులునలుపుకుంటూ) యీయేడు

లక్షరూపాయలు దండగ వచ్చిందండి లేకపోతే ఖామందులవారికి మేము దాచుకుంటామా?

కమీ—అయితే యేమాత్రం తెచ్చావు ఇప్పుడుడబ్బు

(ధ- శె—చెప్పుట కనుమానించుచుండగా)

ఓడ్వ—ప్రభుత్వము వారు ధనసెట్టిగారి రాజభక్తికిమెచ్చి రాయ్‌సాహెబు బిరుదమునిచ్చి ఇంకను ఎక్కువగా నాదరించెదమని వాగ్దానము చేసియున్నారు. (అనికాగితము చేతికిచ్చును.)

ధ—(కాగితముపుచ్చుకొని కండ్లకద్దుకొని, వడిలోనుంచి యింకొకరూపాయల మూటను దీసి రెండుమూటలనుకలిపి) అయ్యా, 2 వేలురూపాయిలు యుద్ధఋణమునకు 1116 ప్రభుత్వమువారికి కానుకగాను అర్పించుచున్నాను.

కమీ—మీవర్తకులు గుణములుపోనీయకపోతివి. గవర్నరుగారిదగ్గర యెలామాట్లాడవలసినది తెలియదునీకు. ఈముష్టిపెట్టుటకేనా నిన్నురప్పించుచున్నది. చాలు చాలులే పో. (అనినెట్టుచున్నాడు.)

ధ—బాబు-బాబూ క్షమించాలి అజ్ఞానం,ముండాకొడుకులం [రహస్యముగా కమీషనరుతో ఏమియ్యమంటారు బాబూ తమరుసెలవియ్యండిఅనుచున్నాడు.]

కమీ—రహస్యముగా రు 10000 లకు చెక్కువ్రాసియియ్య. గవర్నరుగారిని క్షమాపణగోరుకో.

ధ—[చెంపలువాయించుకొనుచు] బాబూ 50,000 కు చెక్కుపుచ్చుకొండి [అని వ్రాసి యిచ్చుచున్నాడు.]

ఓడ్వ-(well next)తరువాత తరువాత గుడ్ బై శెట్టిGood bye- Setty

[భటులు ధనశెట్టిని బయటికి పంపుదురు.]

భ—అయ్యా. రావుసాహెబు డాబ్‌సింగుగారు వచ్చియున్నారు.

కమీ—లోనికి తీసికొనిరమ్ము.

(ప్రవేశము డాబ్ సింగు హేట్ (దొరటోపీ) బూట్‌సూట్‌తో)

డాబ్—గుడ్ మార్నింగు అని (Hat) టోపీతీయుచున్నాడు.

[కమీషనరుగారు "షేకుహాండు" (చేయిచేతిలో బెట్టి యూగు లాడించుట) ఇచ్చిసూచ్చన మందగు.]

కమీ—(ఓడ్వాయరుగారి వైపు చూచి) ఏకు చాలశ్రమ దీసికొని రోజుకువందలమంది మనుష్యులని వేలకు వేలుడబ్బును పోగు చేయుచున్నారు

ఓడ్వా—ఏమండీ డాబ్ సింగుగారు యుద్ధఋణం ఇంకా యెక్కువగా వచ్చు నుపాయము లేమైనను చెప్పుదురా?

డాబ్—నేనొక క్రొత్తపద్ధతిని దెలిపెదను. అట్లుచేసితివేని కావలసినంతధనము లభించును.

ఓడ్వా—ఏదీ చెప్పుము.

డాబ్—ఇంటికి కొంతమొత్తము నేర్పరచి ఆమొత్తము నెట్లైనను వసూలుచేయుట. అట్లుప్రతియింటినుంచియు కొంతమొత్తమును వసూలుచేసిన కొలది రోజులలో చాలధనము వసూలగును. మనము విధించినతరువాత నిరాకరించు వారెవ్వరును ఉండరు.

ఓడ్వా—భేష్ బాగున్నదినీవు చెప్పినసలహా చాలసమంజసముగానున్నది. నీరాజభక్తికిమెచ్చి ప్రభుత్వమువారు "దివాన్ బహదూరు" అను బిరుదము నిచ్చుట కంగీకరించిరి (అనికాగితముమీద వ్రాసియిచ్చును) ఇంకమీరును మాప్రభుత్వోద్యోగియులును కలసి యీవసూలుపనిని సమగ్రముగా నెరవేర్పుదురు గాక

(తెరలోధ్వని "జేయ్‌రమారమణ గోవిందో హరి?)

ఏమియీకోలాహలము! ఎచ్చటివా జేయ్‌శబ్దములు! మరల ప్రజలు హరితాళము చేయుటలేదుగదా!

భటుడు—అయ్యా, యీరోజు శ్రీరామనవమి ఉత్సవమట. ఎప్పుడును కలయని హిందూమహమ్మదీయులు నేడు కలసి మెలసి

ఉత్సవమును మామూలుకన్న వేయిరెట్లెక్కువ యుత్సాహముతో సాగించుచున్నారు. ఉత్సవ మీవైపునకే వచ్చుచున్నది.

ఓడ్వా—ఏమది! ఏమది! హిందువులు మహమ్మదీయులు కలసి యుత్సవమా! ఎంతఆశ్చర్యము! ఎట్టివిపరీతము!

డయ్యా—అయ్యా, యీ స్వల్పవిషయమునకు మీరంతగా విచారించుటేటికి మీయాజ్ఞ యైనచో యిప్పుడేపోయి వారినందరిని బెదరగొట్టి యిండ్లకంపెదను.

జార్ సర్—అయ్యా అట్లుచేయుటకు నేనును సిద్ధముగానున్నాను.

ఓడ్వా—ఆగుడు! ఆగుడు! వారి యాగడము యెంతవరకు పోవునో కొంచెమాగి విచారించెదము

(తెరలో మరల)

శ్రీమాద్ రమారమణ గోవిందోహరి, శ్రీమహాత్మా గాంధీకీ జేయ్, హిందు ముసల్మానుకు జేయ్, సత్యపాల్ కిచ్లుగార్లకు జేయి

(ప్రవేశము హిందువులు మహమ్మదీయుల ఉత్సవము.)

భజన.

నాదనామక్రియ రాగము.

చాపుతాళము.

శ్రీరామనామం మరువాం మరువాం।
సిద్ధము యమునకు వెరువాం వెరువాం॥ వలె

శ్రీగాంధినామం మరువాం మరువాం।
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం॥
కూడిభారతమాత గొలుతాం గొలుతాం।
భూదేవి గుణముల దలతాం దలతాం॥

దేశచరిత చెవుల విందాం విందాం ।
దేశకథలు చెప్పల మందాం మందాం ॥శ్రీ॥
దేశభక్తులు మాకు సారాం సారాం ।
దేశద్రోహులు మాకు దూరాం దూరాం ॥
మా గాంధినే మేము నమ్మేం నమ్మేం ।
మరియితరులను మేము నమ్మాం నమ్మాం ॥శ్రీ॥
భరతమాత నెపుడు మరువాం మరువాం ।
ప్రభువుల శిక్షకు వెరువాం వెరువాం ॥
అవనీజనని సేవ మానాం మానాం ।
మరియొకజోలంటే మానాం మానాం ॥శ్రీ॥
స్వారాజ్య ప్రాప్తిని కందాం కందాం ।
స్వాతంత్ర్యమునమన ముందాం ముందాం ॥శ్రీ॥
(అనిమరల జయజయశబ్దములతో నిష్క్రమింతురు.)

ఓడ్వ్యా—ఆహా! ఏమియీ ఆగడము! హిందూ మహమ్మదీయుల కింత సఖ్య మెట్లుకుదిరెను! కానిండు కానిండు (అనితలయూచుచున్నాడు.)

భటుడు—అయ్యా, "రైజడా భగత్ రామ్" గారువచ్చి యున్నారు.

ఓడ్వ్యా—లోనికి గొనిరమ్ము.

భటుడు—చిత్తము.

(ప్రవేశము-భగత్ రామ్)

భగ—గుడ్ మార్నింగ్ (అని సలాంచేసి నిలుచబడును.)

ఓడ్వ్యా—ఏమండి, నిన్న మీయూరిలో హరితాళము ఎటుజరిగెను?

భగ—సంపూర్ణమైన హరితాళము జరిగెను. ప్రజలంద రేకగ్రీవముగా పాల్గొనిరి.

ఓడ్వ్యా—దీనికెల్లయు కారణమేమని మీయూహ?

భగ—గాంధిమహాత్ముని ఆత్మశక్తియు, ప్రజల కాయనపైగల విశ్వా

సమును కారణములని నే నూహించెదను.

ఓడ్వ్యా—ఆత్మశక్తియా! (ముష్టిలంఘించి) భగత్ రామ్ గారూ! గాంధి యాత్మశక్తికి మించినశక్తి యింకొకటున్నదని చెప్పెదను (అని కోపోద్రిక్తుడయి)

మా॥ భటులారా, వడిపోయిబంధముల నీపాంచాలమున్ గట్టు డె
వ్వటికైనన్ మనకొంపముంచునది యీపంజాబుదేశంబె మీ
పటుదర్పంబున భీతిగొల్పి, సకలోపాయంబులన్నన్ని యె
ట్లిటులైనన్ ధరరాజభక్తి స్థిరమౌ నేర్పాటులన్ జేయుడీ॥

డయ్యారు, జాన్సను—సిద్ధము సిద్ధము (అని లేచుచున్నారు.)

ఓడ్వ్యా—

తే॥ గీ॥ హిందువులు ముసల్మాను లేకమగుట
కెవ్వ రాధారమైనారొ యిప్పుడట్టి
సత్యపాల్ కిచ్లునాయకుల్ జనులకింక
కండ్లబడకుండ జేయుడీ క్షణమె పోయి॥

ఇంకనదియు నిదియు ననసేల పంజాబుదేశము నిష్టమువచ్చినట్లు విజృంభింపనీయక కాళ్ళుచేతులనంటగట్టి కారాగృహమున బంధింపవలయును. ప్రజలనుయథేచ్ఛగా సంచరింపనీయరాదు. ఈవిధి రాజభక్తి నెలకొల్పుటయే మనకర్తవ్యము.

డ, జా—సిద్ధము- సిద్ధము అవశ్యము అట్లుచేయుదుము (అని తొడలు గొట్టుకొనుచు వెడలిపోవుదురు.)

ఓడ్వ్యా—ఇంక, ఈదేశమున అరాజక మెట్లు నశింపదో గనుగొనెద.

(నిష్క్రమింతురు)

(తెరపడును)

౨వ రంగము, చెరసాల.

(తెరలో) స్త్రీ (పాంచాలమాత)

మ॥ అకటా దుష్టులు నన్ను బట్టుకొని రన్యాయంబు గన్గొంటిరే
సకలైశ్వర్య సమృద్ధిగల్గు భరతక్ష్మామాతృ గర్భంబునం
దొక పుత్రీరతనంబునై జననమే నొందంగ నాకిట్టి కం
టకమేనాటి స్వకీయ కర్మఫలమో నాకేటి ప్రారబ్ధమో॥

(భటులు పాంచాలమాత నీడ్చుకొనివచ్చి బంధములగట్టుచున్నారు)

పాం॥ మా॥ (మరల) అకటా దుష్టులు ......(అను పద్యము చదివి).
అక్కటకటా నాకిప్పుడు దిక్కెవ్వరు? సకలసౌభాగ్యముల కాటపట్టై ధైర్య, శౌర్యదర్పంబుల కొలవాలమై భారతీయరాష్ట్రములకెల్ల మిన్నయనిపించుకొనుచు శివిగా విరాజిల్లు పాంచాలదేశమాత నగునాకా యీ అగచాట్లు! ఆ చతుర్ముఖుడు నా ముఖమున నిట్లు వ్రాసెనుగా బోలు!

భటుడు—నీ పరితాప మింక జాలును నోరుమూసుకొనిరమ్ము (అని లాగుచున్నాడు)

పాంచా—అయ్యా! అనవసరముగ మీరీ ఘోరకృత్యమునకు దిగి నన్నేల బంధించెదరు..

భ—నీ ప్రశ్నలకు మేమిక ప్రత్యుత్తరమీయము మాదొరగారి యాజ్ఞయైనది. నడు నడు.

పాంచా—అయ్యయ్యో,

తే॥ గీ॥ భారతీయ రాష్ట్రముల ప్రప్రథమమగుచు
పేరుప్రఖ్యాతి బడసిన పృథ్వియనుచు
చెప్పుకొందురు నన్ను దేశీయులెల్ల
అట్టి నాకేల గల్గెనో యిట్టిగతులు॥

అయ్యో, దైవమా! నాకిట్టి వ్రాత వ్రాసితివి.

భ—నీవు కదలకుండిన మేమీడ్చుకొని పోయెదము. (అని లాగుకొనిపుచుండగా)

పాంచా—

కీర్తన. రాగం. తాళం.

ఓరోరి మూర్ఖుడా పక్షపాతముగ నీ గతి నీడ్చుటా॥
నీకుతగునా-న్యాయమా-కుటిలమతీ-తులువ-పలువ-
దురాత్మ దుర్మతి దుష్కర్ముడ॥ ఓరోరి॥
నీచ బానిసవు-యీ అల్పశిరినీ కేటికీ దుర్మతి
ఇంత కేమనిన యేమి ప్రయోజనము రా
యీ దేశస్థితి యిట్లున్నది హా హా హా ॥ ఓరోరి॥

తెరలో— (ఓరోరి మూర్ఖులారా దీనయైయున్న మాపాంచాలమాత నెంతకష్ట పెట్టుచున్నారు. నిలువుడు నిలువుడు)

(ప్రవేశము- సత్యపాల్, కిష్టా)

సత్య—

శా॥ ఓరోరీ, కుటిలాత్ములార, మదమా యున్మాదమా యీ నిరాధారంబైన స్వదేశమాత కడనా దర్పంబు జూపించుటన్
నోరుక్ జేయియు గట్టగా బడిన దీనుల్ భారతీయుల్ గదా
వారిన్ గల్గిసదా కృశించు ధరకీ బాధంబులింకేటికో?

కిష్టా—

శా॥ ఔరా! యెంతటి ఘోరకృత్యమురా, యీ అన్యాయపుం గూటికై
యీ రాజ్యంబున సేవకావదవి మీ కేరీతి నాశించినా
రో, రాజ్యంబులనేలు వారికయినన్ రోషంబు లేదే, నిరా
ధారంబై కృశియించు దేశజనులన్ దండింతురే యీగతిన్!

(భటులు విభ్రాంతి జెంది జూచుచుండ)

సత్య—తల్లీ, మాకై నీవింతగా వగవదగదు. సకలసౌభాగ్య సమృద్ధి గలిగి విఖ్యాతిగను వీరమాతవగు నీకిట్టి దుస్థితిని దెచ్చి మమ్మనా

ధలనుగా సృజించిన యాపరమేశ్వరుని చిన్నచూపులకు చింతించుచుంటిమేగాని వేరొక విచారము మాకులేదు.

పాంచా—తనయులారా, సర్వమునువిధివశంబై యున్నది. మనకర్మఫలమును మనమనుభవించి తీరవలయును. కాని, సర్వదాపరమేశ్వరునినమ్మి, మీదాస్యబంధముల ద్రెంచుకొనుటకై మీరుప్రయత్నించి స్వాతంత్ర్యులగుటయే నాకుపరమ సంతోషము. ధైర్యసాహసములం దెన్నడును తీసిపోక, పౌరుషప్రతాపములందసామాన్యమై అఖండ ప్రఖ్యాతికాలవాలమైన మీ దేశమాతృ గౌరవమునననుసరించి మీరెప్పుడును వర్తింతురనిమిమ్ములను హెచ్చరించుచున్నాను.

(తెరలో)

తే॥ గీ॥ సత్యపాల్ కిచ్లు అనువారి జాడనెరిగి
సత్వరమెవారి బంధించి జైలుకంపు
డయ్య, భటులార ఓడ్వయరాజ్ఞనిచ్చె
పొండు నలుదిశల్ పరికించి రండు వేగ॥

సత్య—అదిగో, భటులుమాకై వెదుకుచు వచ్చుచున్నట్లున్నారు. (కిచ్లూవైపుచూచి) మిత్రా! పాపమా స్వల్పజీతమును పుచ్చుకొని పొట్టగడుపుకొను బీదభటుల కనవసరశ్రమనీయకుండ మనమేపోయి వారియధీన మగుదమురమ్ము.

కి—కానిమ్ము, మిత్రమా, సర్వమునకును సిద్ధమయియున్న మనకిది యొకలెక్కయగునా?

పాం-మా—అయ్యో, నాపుత్రులారా, ఇకమిమ్ము నాకనులయెదుట గూడనుంచరుగాబోలు? నేనేమిసేయుదును (అనిదుఃఖింప)

సత్య—తల్లీ, మాకేమిగాని నీయగచాట్లను చూచిన మాకుమొగమెత్తుటకు బుద్ధిపుట్టుటలేదు.

సీ॥ ఉన్నారమమ్మని కన్నకుమారుల
మనుపేర చెడబుట్టినట్టిమేము
ఉన్నారు తనయులెన్నోవేలు నీకుగ
ర్భమునందుబుట్టి వ్యర్థముగ నేడు
ఉన్నారు ధీరులై వన్నెగాంచినసిక్కు
విస్లాము లెందరో యేమిసేయ
ఉన్నది నీకెంతో యౌన్నత్య మవని భా
రతరాష్ట్రముల యందులాభమేమి
తే॥ గీ॥ ఉన్నవి సమృద్ధిగాగ నీకన్నివసతు
లున్నవిక పాడిపంటలు, నున్నదెంతో
నీకుసౌభాగ్యమకట యున్నియునుగలిగి
కటికియగచాట్ల పాలైతి గాదెతల్లి!

(తెరలోనుండి)

అదిగో- అదిగో- వారిరువురును ఇచ్చటనే డాగియున్నారు. (అని యిరువురుభటులు ప్రవేశించి సత్యపాల్ కిచ్లూగార్లను పట్టుకొని సంకెలలు తగిలించుచున్నారు.)

సత్య—తల్లీ, నేటికిమాకు శ్రీకృష్ణుని సందర్శనము లభింపనున్నది. మేమిక నాకృష్ణుని జన్మస్థానమున కేగుచున్నాము "వజ్రింవశో నభిద్యతే" యన్నట్లు బంధిఖానానుభవించి బంధిఖానాను వదిలించుకొనెదము. శ్రీకృష్ణుని జన్మస్థానమున వసించి శ్రీకృష్ణునిదయకు పాత్రులమయ్యెదము.

పాం-మా—తనయులారా, మీరుచక్కని హితవు గ్రహించితిరి. మనపాంచాలిపాలిటి పరమేశ్వరుండగు శ్రీకృష్ణుడే మనకు దిక్కు. ఆమహామహుని నమ్మి సర్వమునకును సిద్ధమగుటయే మనకు ముక్తిమార్గము. కావున తనయులారా, ధైర్యము వహించి సర్వదా శ్రీకృష్ణునినమ్మి ప్రవర్తింపుడు.

భటు—ఇకమీసంభాషణ చాలును. నడువుడు నడువుడు (అని యీడ్చుచున్నారు.)

పాం-మా—అయ్యా, మీరు మట్టుకింత కాఠిన్య మేలవహించెదరు.

తే॥ గీ॥ పొట్టకూటికేగద యీప్రభుత్వమునకు
మీరునౌకరీల్ జేయుట, లేరె యిట్టి
నౌకరీల్ సేయకుండ యెందరో ధరిత్రి
వారలందరు చచ్చిరే, మీరువలెను
బ్రతుకలేరె యీపాడు జీవనము లేక।

కీర్తన — తోహార

1 భటులారా వాతవయుల మీరిటు బాధలపెట్టగ రాకండీ
కుటిలమతులు దుర్మార్గులు క్రూరులు కోరినదెల్లను జేసెదరా
2 భటులైనను మీరెల్లరిపుడమి భారతజాతిని బుట్టితిరీ
ఎటులైనను మీరెల్లరేకముగ నేలుకొందుమీ రాజ్యమునీరే॥భ॥
3 ఎట్టులైన మీపొట్టకూడెగద యీనెత్తురు కూడెందులకు
కటుదర్పంబున బ్రతుకలేమియని బయటికిరండీ స్వేచ్ఛగను ॥భ॥
4 ఆర్యులసంతతియం దుదయించియు ధైర్యములేదో వీర్యములేదో
కార్యశూరులై ఘనస్వాతంత్ర్య గరిమనుగాంచగ గదలుడి వేగ ॥భ॥

(భటులు నిశ్చేష్టులయి యొక్క నిముసమాగి)

భటు—చూచుచున్నకొలదిని ఆలస్యమగుచున్నది. రండురండు లేకేని బలవంతముగా మిమ్మీడ్చుకొని పోయెదము. (అనిలాగుచున్నారు.)

2—భటులారా, మీరాగ్రహింపవలదు. మేముమీతో వచ్చుటకై సిద్ధముగనున్నాము. మాతా మేమిక సెలవుగైకొనెదము. ఎచ్చటనున్నను నిన్ను మరువము. నీనామస్మరణచేయుచునీసేవయందేమునిగి తేలుచుందము.

(ఇరువురుభటులు. వారిరువురిని లాక్కొని పోవుదురు)

పాం-మా— ఆహా! దైవమా, నేనేమి సేయుదును వారింక దిక్కెవ్వరు?

భటులు— నడువుము. చాలసేపటినుండియు పామని మేమూరు కొనుచున్నాము ఇకనూరకొనజాలము:—నడు—నడు.

(అని లాగుదురు)

పాం-మా— అయ్యా, నాపైమీకింత తీవ్రమేల; మీ ప్రభువులకే నేమిచేసితిని.

(తెరలో)

దయ్యరు—భటులారా, ఏమి యీఆలస్యము— పాంచాలదేశము నింకను బంధించుట ముగియలేదా? మీకు సాధ్యముగానిచో యిదే నేను వచ్చుచున్నాను.

(అని గంభీరస్వరముతో ముందుకు దుమికి)

భటులారా,

శా॥ ఔరా యింతటి జాగుచేసితి రసాధ్యంబైనచో నన్ వడిన్
జేరన్ రమ్మని బిల్వరేమి? యిదె సంసిద్ధుండనై వచ్చితిన్
నేరంబున్నది లేనిదిన్ గనక నిన్ శిక్షింతుపాంచాల మా
తా, రమ్మింకను నీదుటక్కులకు సాధ్యంబౌదునే ధీరుడన్।

(భటులుతొలగగా, దయ్యరు పాంచాలమాతను ఖైదులోనికి యీడ్చుచున్నాడు)

పాం-మా— హా! దైవమా, రక్షింపుము రక్షింపుము

(అని మూర్ఛిల్లుచున్నది)

(తెరపడును)

3 రంగము

[అమృతసరము— 10 ఏప్రియల్]

జైలుస్టేషన్—బ్రిడ్జివంతెన భటులకావలా—

[ప్రవేశము. ధీరసింగు వీరలాల్ మొదలైన వేలకువేలుజనులు కిచ్లూ సత్యపాల్ గార్లకై వెదకుచు దుఃఖసూచకముగా ఉత్త తలకాయలతో భగవంతుని ధ్యానము సేయుచున్నారు. కర్రలు కత్తులు ఏమియును లేవు]

భజన — కీర్తన.

రామా- రామా- రామా-కలియుగరామా- గాంధీనామా॥
సత్యపాలుకిచ్లూ నాయకుల జాడదెలిపివడి సంతసమిడవే॥
1 వీరులుశూరులు బెబ్బులి పిల్లలు వీరిరువురువీర నాయకులు
యూరిలోపల తేరుజూడ నేమైరో యేమో తెలియదు రామా॥ రామా
క్రూరులగుచు కడుఘోరకష్టముల మాన్ప్రభులిటుమము మలమల
మాడ్చెదు-
భారము దేవా భరియింపగలే- మోరమేశ్వరా జేరవెయుము॥
రామా- రామా॥
నడిరేయిన మేనరుడికి తెలియక వడి వడి వీరుల నడిపించిరయో
ఇడుమల బెట్టిరో యేమి యొనర్చిరో కడతేర్చిరో, యేకర్మమొ
యేమో రామా-రామా-రామా॥ సత్యపాలు॥

ధీర—సోదరులారా, మన నాయకులగు సత్యపాల్ కిచ్లూగార్లనీ ప్రాంతములం దెచ్చటను ఉంచినట్లు తోచదు. ఈరోజేమైనను సరే వారిజాడ తెలిసికొని వారిని విడుదలచేయించుకొని మన యిండ్లకు చేరవలసినదే.

వీర—మన మీవిధిని వీధులవెంట దిరిగిన ప్రయోజనము లేదు. మన మందరమును 'డిప్యూటీకమీషనరు' (సైనికోద్యోగి) గారింటికి వెళ్ళి వారి నెటులైనను బ్రతిమిలాడి మన నాయకులను విడిపించుకొందము.

ధీర—అట్లయిన మనమీ జైలువంతెన మీదుగా 'కమీషనరు' గారింటి కరుగుదము రండు.

అందరు (శ్రీగాంధి మహాత్మకు జేయ్, శ్రీసత్యపాల్, కిచ్లూగార్లకు జేయ్)

[అందరును వంతెనను సమీపించగా]

[భటులు తుపాకుల బారుపెట్టి జనము నాటంకపరచుచున్నారు]

భటుడు—జనులారా, మిమ్మిటుపోనీయము. తొలగిపొండు. లేదేని మిమ్మందరిని తరిమి వేయవలసివచ్చును.

ధీర—అయ్యా! మేమెవ్వరిని యేమిచేయుటకును పోవుటలేదు. డిప్యూటీ కమీషనరుగారి బంగళాకు వెళ్ళి వారితో నొకమనవి జేసికొందుము. దయచేసిమాకు దారినొసగుడు.

భటు—దారిలేదు గీరిలేదు పో.

(అనితుపాకులతో భటులు జనమును నెట్టుచున్నారు.)

జనము—జేయ్ శ్రీమద్రమారమణగోవిందో హరి శ్రీమహాత్మాగాంధీకి జేయ్"

[అని జనము ముందుకుత్రోసికొని పోవుచున్నారు భటులు వెనుకకునెట్టుచు జనమును కొట్టుచున్నారు. భటులపై శిలావర్షము కురియుచున్నది.]

ఈసమ్మర్దములో "(Fire- Fire) కాల్చుడు కాల్చుడు" అను ధ్వని వినబడుచున్నది. వెంటనేతుపాకులు గురిపెట్టి కాల్చుచున్నారు- జనమల్లకల్లోలమై వారిలో కొందరు క్రిందగూలుచున్నారు.

(ప్రవేశము: మేకర్బుల్ మహమ్మద్- శలేరియా
అను నిరువురున్యాయవాదులు)

వారిద్దరు—జనులారా, శాంతింపుడు శాంతింపుడు భటులారా, కాల్పవలదు వలదు. ఆగుడు ఆగుడు- కాల్చుట ఆపండి-దయచేసి ఆపండి. మేమీజనమునకు బోధజేసి యిండ్లకంపెదము.

(కాల్చుట ఆగలేదు- జనమల్లకల్లోలమై పారిపోవుచున్నారు పిమ్మట భటులు కాల్చుటమానిరి- తరుపరి)

మే-మహమ్మద్—(భటులను సమీపించి) అయ్యా, ఈగాయములు తగిలినవారికి వైద్యసహాయము లేమియైన చేసితిరా ?

భటులు—మాకు తెలియదు.

మే-మహ—శలేరియాగారూ, నేనుపోయి వైద్యుని గొనివచ్చెదను

(అనిపరుగిడుచుండగా)

భటు—మీరిటుపోవుటకు వీలులేదు. (అని వెనుకకు నెట్టుచున్నాడు)

శలే—మహమ్మద్‌గారూ, ప్రభుత్వమువారు కాల్పనిశ్చయించుకొనినపుడు దెబ్బలుతగిలినవారికి వైద్యసహాయము లేర్పరుచుట భావ్యమని వారికి తోచలేదుగాబోలు. పైగా మనను గూడ నట్టిప్రయత్నములు చేయనిచ్చుటలేదు. కటకటా, ఎంతటిఘోరకృత్యము—

తే॥ గీ॥ జగతికెల్లను హిందుదేశంబనంగ
పేరుప్రఖ్యాతిబడసిన వీరమాత
గర్భమందున జనియించి కడకు నేడు
దిక్కులేక యిట్లుంటిరే ధీరులార॥

మిత్రమా! మనచేతనైంతవరకు వీరికుపచారమును చేయుదమురమ్ము.

[(తెరలో)"నీచులారా నిలువుడు - నిలువుడు - డయ్యరు దొరగారి యాజ్ఞ నాలింపుడు" అనుకలవరము.]

(జనులను తరుముచు డయ్యరు ప్రవేశము.)

డయ్యరు—

శా॥ ఔరా! యెంతటి యాగడంబురి! భయంబావంతయున్ లేదొకో
యీరాజ్యంబున రాజులేనిగతిబల్ హీనంబుగాజూతురే
శూరుండోడ్వయరేలుచుండెననుచున్ సుంతేనియున్ జంకరే
ధీరాగ్రేసరుడైన డయ్యరిదె యేతెంచెన్ భయంబందుడీ॥

మ॥ ఇదిగో నొక్కఫిరంగిదెబ్బకెకుర్రై యేమౌదురో జూచుకొం
డు,దయన్ జూపడు మీకు డయ్యరెపుడున్ పొండింక, మీరిచ్చటన్
వదరన్ గావల దిష్టమైనటుల, మీ ప్రాణంబులన్ దీపి మీ
హృదయంబుల్ విశదాత్మ శాంతినము పొండీ వేగమే యిండ్లకున్॥

(ప్రవేశము ధీరసింగు వీరలాల్ గబగబ ఉరుకుచు.)

ధీర— మిత్రమా, యూరిలోనికి డయ్యరు ప్రవేశించినట్లున్నాడు. మనముపోయి ప్రజలను శాంతముగా మెలంగమని హెచ్చరించుదము రమ్ము.

వీర—అట్లయిన పోవుదమురమ్ము.

(జనులు భీభత్సులైనానాచికాకులంబడుచున్నారు)

(ధీరసింగు వీరలాల్ జనులను సమీపించి)

ధీర॥—

మ॥ జనులారా యిపుడాగ్రహింపవల దాజ్ఞాపించె శ్రీగాంధి స
న్మౌని శాంతంబును వీడరాదనుచు, మిమ్మున్ గాల్చి వేయంగవీ
లున్నకై డయ్యరు వేచియుండె; మఱి కిచ్లూ సత్యపాల్ నాయకుల్
గొనిపోవన్ బడిరే ప్రదేశమునకో గోపింపలాభంబొకో॥

కావున జనులారా, మీరిక సత్వరము శాంతముగా నిండ్లకు పొండు. గాంధి మహాత్ముడీ రోజు స్వయముగా మీకడకు వచ్చి శాంతోపదేశము జేయ నిశ్చయించుకొనెను. కాని ప్రభుత్వము వారాయన నట్లు చేయనియ్యక నిర్బంధ పరచిరని యిప్పుడే తంతి

వార్త గూడవచ్చినది. కావున మనమందరము వారిసందేశమును గమనించి శాంతముగానుండవలెను.

(జనులలో గాంధిగారి నిర్బంధము వినుటతోడనే కల్లోలము హెచ్చి, గాంధిమహాత్మాకీ జేయ్ అని అరచుచు పోవుచున్నారు.)

డ— భటులారా, మనమూరక చూచుచున్నంతవరకును అల్లరి మీరిపోవుచున్నది. మాప్రభుత్వమున గూడ ఇదివరకు వలె నాటలాడుటకు వీలులేదు, కావున కనబడినవారిని కనపడినట్లు "అరెస్టు" చేయుడు. దేశమున సైనిక శాసనము ప్రవేశపెట్టబడినది. ఇక విచారణతో నవసరములేదు. మీయిష్టము వచ్చినట్లు అందరిని పట్టి బంధింపుడు.

(అని నిష్క్రమించును)

(వెంటనే భటులచ్చటనున్నవారిని చాలమందిని పట్టుకొందురు: ధీరసింగు వీరలాల్ గూడ పట్టుకొనబడిరి)

వీర— అయ్యా, మేము ప్రజలము, శాంతముగానుండమని చెప్పుచున్నాము. మమ్మేల బంధించెదరు.

భటుడు— మాకవియన్నియు తెలియవు. నాయకులుగా కనపడిన వారందరిని పట్టుకొమ్మని మాకాజ్ఞనిచ్చిరి. మీరు నాయకులుగా కనపడుచున్నారు.

(అని పట్టుకుపోవుదురు.)

(తెర పడును.)

పాంచాల పరాభవము

తృతీయాంకము.

1 వ రంగము.

అమృతసరము 13 ఏప్రియల్ 1919.

(ప్రవేశము బాలుడు డబ్బావాయించుకొనుచు)

చాటింపు.

ఈసాయంత్రం నాలుగు గంటలకు జలియన్ వాలా తోటలో లాలా కన్హా లాలుగారి యధ్యక్షతక్రింద ఒక పెద్ద సభ జరుగును గావున యూరావన్మంది రావలసిందో హోయ్.

(అని మూడుసారులు చాటించి నిష్క్రమించును)

(వెంటనే డయ్యరు భటులు ఢంకావాయించుచు ప్రవేశము.)

(డయ్యరు ఇంగ్లీషులో చెప్పగా భటుడు దేశభాషలోనికి తర్జుమా చేయుచున్నాడు. నగరములో ముఖ్యమైనచోట్ల నిలచి చాటించుదురు.)

చాటింపు.

(డయ్యరు ఇంగ్లీషుతో చెప్ప భటుడు దేశీయభాషలో పల్కుచున్నాడు.)

డ— No procession of any kind is permitted to parade the city or outside of it any time.

భటు— నగరములో గాని ఊరిబయటగాని యేవేళటప్పుడును ఏవిధమైనటువంటిన్ని ఊరేగింపులు ఉత్సవములు చేయగూడదో హోయ్.

డ—Any such procession or gathering of 4 men will be looked upon and treated as an unlawful assembly and dispersed by force of arms if necessary.

భటు—అటువంటి యూరేగి[illegible] [illegible] యెక్కువ
గల సమావేశములు [illegible] సక్రమ
ముగా శిక్ష జేయబడును [illegible] నాయుధములతో
అట్లు సమావేశములు [illegible] రోహాహోయ్.

డ— No person residing in the City is permitted to leave his house after 8 P. M. Any person found in the street after 8 P. M., is lible to be shot

భ— మరియు, ఈనగరమం[illegible] [illegible] యే మనుష్యుడును
రాత్రియెనిమిదిగంటల [illegible] బయటకనబడ
రాదు. అట్లానేషులు [illegible] గంటల తరువాత
కనపడేవారు తుపాకులతో [illegible] వేయబడుదురని అందరు
తెలిసికొనవలసిన ద్రోహహోయ్.

(ఈవిధముగా [illegible] [illegible] [illegible].)

---

2 రంగము

జలియన్ వాలాతోట (Jallianwala Bagh)

(తోటలో మూడు [illegible], [illegible]- [illegible]- బావియుండును.)

సభ—హాన్ సరాజ్ అధ్యక్షుడు. 20 000 జనము.

హాన్ సరాజ్—మహాజనులారా, [illegible] నాడు సమావేశ
మైన విషయము మీకు తెలిసియేయున్నది. మన దేశస్థితి నానా
టికి సందిగ్ధమునకు వచ్చుచున్నది. ప్రభుత్వము వారి దౌర్జన్య

మునకు [illegible] [illegible] మిత్రమీరిపోవుచున్నది.
[illegible] ఘోషించుచుండ మన
రాష్ట్ర[illegible] [illegible] వేశ పెట్టిరి. ఇక మన
మందరము [illegible] సిద్ధముగనుండవలసి
నదే. [illegible] నిర్బంధించిరి.
సత్యపాల్ కిచ్లూ[illegible] [illegible] పంపివేసిరి.
మహాత్మా [illegible] దేశమును [illegible] నాటంకపర
చిరి. ఇంక [illegible] [illegible] చరించిరి. అయినప్ప
టికిని [illegible] శాంతమును మరు
వరాదు. దౌర్జన్య[illegible] సత్యాగ్రహవ్రత ధర్మ
మిదియే. మహాత్మా [illegible] రానిచ్చినచో వారే
మీకు [illegible] వారు రానీలు లేనందున
వారి[illegible] పెట్టుచున్నాము. దయతో తా
మందరును [illegible] సత్యాగ్రహవ్రతమునకు భంగము
రాకుండునట్లు [illegible] చున్నాను.

(పైకి విమాన[illegible] కలవరము జెందుదురు.)

జనులారా, [illegible] తిరుగుచున్నది విమానము. దానిని
జూచి మీరు భయపడ[illegible]. [illegible] సిద్ధమైయున్న [illegible]
విమానమునుచూచి భయపడకూడదు.

(తెరలో అరచే, భటులారా, [illegible] నెవరో కూడినట్లు
న్నారు మీమీ తుపాకులతో సిద్ధముగా[illegible])

([illegible] [illegible] [illegible] భటులు)

డయ్యర్—

శా॥ ఓరీ నీచమదాంధులార, [illegible] జూపుచు
న్నారా, డయ్యరు [illegible] [illegible] [illegible] రే?

ఢీరుల్ గీరులు బన్కి రారిపుడు మీదికెక్క వ్వరేనున్న చో
జేరన్ రమ్మని బిల్చి కొండిచట నాచేజాపు సిక్కంబికన్॥

భటులారా, మీరందరు మూడు మూలాలుగా నేర్పడి యీసమావేశమును ముట్టడించుడు. నాలుగవ వైపునేను వచ్చెదను. తుపాకులను భారులు పెట్టిసిద్ధముగనుండుడు.

(భటులు నాలుగువైపులను ఊరికి సమీపింతురు.)

డ— Fire—Fire కాల్చుడు కాల్చుడు

(అందరును తుపాకులను తీసి పేల్చుచున్నారు

సభ అల్లకల్లోలమైనది. జనము పారిపోవుచున్నారు. కొందరు క్రింద గూలుచున్నారు.)

హా౯ శ—జనులారా, డయరాసురుడు ప్రవేశించినాడు. మీరు భయపడవలదు. గాంధి నామస్మరణచే యీ క్రూరుని బారినుండి తప్పించుకొనవలయును. దౌర్జన్యమునకు దిగవద్దు. శాంతము మరువవద్దు. సత్యాగ్రహవ్రతము విడువ వలదు. శాంతము శాంతము- శాంతము (అనుచు వేదికమైనుండి క్రిందకూలుచున్నాడు)

డయ్యరు సేనలో ఒకఆఫీసరు॥ భటులారా, ఒక్కయూరోపియన్ ప్రాణమునకు 1000 మంది హిందూదేశీయుల ప్రాణములు తీయవలయును. *

మరియొకఆఫీసరు—ఈనగరమును ముట్టడి వేసికొల్ల బెట్టవలయును

(అనుచు సేన నిష్క్రమించు చున్నది)

గాయములు తగిలి పడిపోయినవారు

మదనమోహన్—(13 యేండ్లవయస్సుగలబాలుడు)

తే॥గీ॥ అకట యేపాపమెరుగనియట్టినన్ను
గొట్టిపుణ్యమెంతయొ మూటగట్టినట్టి

* *Vide* The Hunter Committee Report and the Congress Sub-Committee Report.

పరమపూర్వ దయాస్వభావంబువలన
స్వర్గమున కేగుచుంటినో భరతమాత॥

తే॥ గీ॥ పుడమి నీగర్భమందున బుట్టినాడ
చేతులారంగ నీ సేవజేయుటకును
కోర్కెగలదో భరతమాత, కూలిపోతి
నీయకాలపున్మృత్యువు చేయిజిక్కి
ఇదియెనాసేవ ప్రాణంబు లిత్తుగొనుము॥

(అని మృతినొందును)

ఉత్తమసింగు— (ఎడమకాలు మోకాలివరకు తెగిపడిపోయినది)

తే॥ గీ॥ దాశ్యపాశంబులనెడు బంధములదగిలి
స్వేచ్ఛగా సంచరింపంగ వీలులేక
నాగులాడెడు పాదమా! యూడిపోయి
బంధముల తెంచుకొని బైటపడితివమ్మ
ఇంకమాకాదశ లభించు టెపుడో దేవ॥

(అని మూర్ఛిల్లును)

మంగళ్ సింగు— (ఎడమచేయి తెగిపడిపోయినది)

తే॥ గీ॥ నీచమైనట్టి దాస్యంబు నాచరించు
పాపపున్ హస్తమా, నన్ను బాసినేడు
బయటబడితివమ్మ స్వరాజ్యపదవిగలిగ ;
ఇంకమాకట్టి దశగల్గుటెపుడో దేవ॥

తే॥ గీ॥ నిదురలేచిన దాదిగా నీకు నాడు
హస్తములురెండు జేర్చి జోహారు లిడని
దినములే దిప్పుడొకచేయి తెగియె, నింక
హస్తములజోడ్చి నిను మొ్రొక్కనాశ లేదు
తల్లి, భారతమాత, నిన్ దలతుమదిని॥

(అని మూర్ఛిల్లును)

(ప్రవేశము పార్వతీ పరమేశ్వరులు)

పర—తే॥ గీ॥ పాపమెరుగని పుణ్యులపాలి వాడ
కలుష మెరుగని సరసుల గాచువాడ
సజ్జనులధాత్రి నెల్లప్డుసాకువాడ
ధర్మమును నిల్పువాడ సత్యంబువాడ॥

తే॥ గీ॥ ధర్మమునునిల్ప ప్రాణముల్ ధారపోయు
వారు; ధర్మయుద్ధంబునఁ బడినశించు
వారు; జన్మహక్కులు లేక పోరు జేసి
జచ్చువారును; మాతృదేశంబుకొరకు
కూలువారును; కాలుని పాలబడరు,
స్వయముగా బిల్చెదను నేను స్వర్గమునకు॥

కావున,

శా॥ ఓ పంజాబుజనంబులార వినుడీ యుద్ధంబునఁ ధీరులై
యేపూర్షుల్ నశియింతురో యవని వారే బంధువుల్ నాకు, నా
డాపుఁ జేరగ వారె యర్హు, లిటస్వాతంత్ర్యంబుకై మీరలెం
తో పోరాట మొనర్చి కూలితిరి నాతో రండు స్వర్గంబుకున్

మరియు,

తే॥ గీ॥ మాతృదేశాభిమానంబు మానసముల
వెలయధీరులై ప్రాణముల్ విడిచినట్టి
యీప్రదేశంబు శాశ్వతమౌ ప్రశస్తి
గాంచి పుణ్యస్థలంబయి గ్రాలుగాత॥

పార్వతీ—నాథా! నిరుసాంతముగా నీ దేశభక్తుల మహిమను పేర్కొనియుండలేదు.

సీ॥ వీరి దేహపు రక్త బిందువుల్ పడునన్ని,
వీరులన్నిసి వేల్ వెడలగలరు

వీరిప్రాణము లెంత వేగంబుగా తీతు
రంత వేగమె స్వరాజ్యంబు గలుగు
వీరినిర్బంధముల్ బిగియింతు రెంతగా
నంతయుల్కగ నవే యంతరించు
వీరికష్టము లెంత విపరీతమగునంత
వేగమే ముక్తి ప్రాప్తించగలదు

తే॥ గీ॥ వీరిదేశాభిమానంబు విరుతు రెంత
నంతగా పెచ్చు పెరుగు దేశాభివృద్ధి
వీరి నణగ ద్రొక్కకొలంది స్వేచ్ఛ పెరుగు
వీరుసామాన్యులా! లేరు వీరి సాటి॥

కావున, నాథా! వీరిని బొందితోఁగూడ మనసాన్నిధ్యమున నుంచుకొందము.

తే॥ గీ॥ దేశసేవాదురంధరో ద్రేకులగుచు
ప్రాణముల ధారవోసిన ప్రౌఢజనులు
జగతికెల్లను మార్గదర్శకులు వీరు
లెందు భారతీయులు మేలుకొందు వేగ॥

(మృతినొందినవారిని తమ వాహనముపై నిడుకొని గగనమార్గమున వీరస్వర్గంబున కేగుచున్నారు.)

తెరపడును

3 రంగము.

ప్రాకించినసందు.

(సందుపొడుగు 150 గజములు.)

[సందుకునడుమలో వేదిక- వేదికపైడయ్యరు వేదికకుదగ్గరగా ముక్కోణము- భటులు]

డ—

మ॥ ఇట "షెర్వుడ్" అను కన్యకామణిని బల్ హీనంబుగాఁజూచినా
రట, స్త్రీజాతి కగౌరవంబనిన మా యాంగ్లేయు లోర్వంగలే,
రెట్టులైనన్ గసిదీర్చుకొందు మికముం దెన్నండిటుల్ సంభవిం
చుట కేమాత్రమెడంబునీయ కిపుడే జూపింతు నాశౌర్యముల్॥

కావున భటులారా,

సీ॥ నిలచుక మనచేత నియమింపబడురీతి
జనులెల్లరు సలాము సలుపవలయు
మనము చెప్పినదెల్లయును సేయకున్నచో
గుల్లపు కొరడాల గొట్టవలయు
ఈ సందులోఁబోవు నెల్లజనుల్ పొట్ట
పైనోరగమూసుకు పాకవలయు
శ్వేతముఖంబుల జాతివారగపడు
నపుడెల్లరును సలామనగవలయు

తే॥ గీ॥ దేశజనులెల్ల లోబడి తిరుగవలయు,
మన మిడెడునాజ్ఞలకు మారుమాటబలుక
కుండ ప్రజలెల్లజచ్చినట్లుండవలయు,
లెందు భటులార, యిట్లొనరింపుడింక॥

తే॥ గీ॥ పృథ్వి "డయ్యరు" నామంబు పేర్కొనుచు నెవ
హడలుకొని జనుల్ గడగడలాడవలయు

శాశ్వతంబుగ నాంగ్లేయ జాతివారి
మేటితన మీ ధరిత్రిలో నాటవలయు॥

భటులారా, మీరింక త్వరితముగ నీదారిలో గనపడువారి నందరిని పెద్దచిన్న తారతమ్యము లేక పట్టి శిక్షించవలయును. మన జాతి స్త్రీ నొక్కదాని నవమానపరచుట యూరకపోదని జూపించుటకీ దేశజనులనందరిని యవమానపరచవలయును. అరుగో యెవరోయిద్దరు వకీళ్ళు వచ్చుచున్నట్లున్నారు. వారినిటకు బట్టితెచ్చి యీకుర్చీలు బెంచీలు మోయించుడు.

(ప్రవేశము యిద్దరు వకీళ్ళు)

భటులు—ఏయ్ యెవరు మీరు? మాదొరగారి యాజ్ఞ అయినది యిటురండు.

(అని వారిని సమీపింతురు.)

వకీ—అయ్యా, మాతో నేమి పనియున్నది?

డ—మీరు వకీళ్ళు కాదా? అట్లయిన ఈకుర్చీలును బెంచీలును మోయుడు.

2 వకీ—అయ్యా, మేమట్టి గౌరవహీనమైనపనిని చేయజాలము. మమ్మట్లు చేయుమని యాజ్ఞాపించుట న్యాయవిరుద్ధము.

డ—న్యాయము గీయము మాకుపనికిరాదు. ఇది సైనిక శాసనమని తెలిసికొనుము. మాయాజ్ఞప్రకారము చేయనిచో యిదిగో తుపాకి

1వకీ— కటకటా, దైవమా, మేమీ పనినిచేయనిచో మాప్రాణములిక దక్కవు.

భ—(తుపాకులచూపించుచు) మోసెదరా లేదా?

(వారిరువురు కుర్చీలనుమోసికొని పోవుచున్నారు.)

(ప్రవేశము లాలా రాలియారామ్)
ఇతనికి ౭౦ యేండ్లు. పొడుగు గడ్డముండును.

భటు—ఇటురమ్ము, నీపేరు రాలియారాం గాదా.

రాలి—అవును.

భటు—మిస్ షెర్వుడ్డును కొట్టినవారి పేర్లు దెల్పెదవా ?

రాలి.—అయ్యా, నేనప్పుడచ్చట లేకపోవుటచే నాకావిషయమును గూర్చి యేమియును తెలియదు.

భటు—నాన్సెన్సు. నిజము దెల్పెదవా లేదా (అని కొరడాతోగొట్టి గడ్డముపట్టుకు గుంజుచు, సందులో అటు ఇటూ త్రిప్పి విడుచుచున్నారు.)

(ప్రవేశము గులామ్ఖాదర్)

భటు—నీపేరేమి.

గులాం—అయ్యా నన్ను గులామ్ఖాదర్ అందురు.

భటు—జనము లూటీగొట్టిన ఆస్తి యెచ్చటనున్నదీ చూపించెదవా?

గులాం—అయ్యా, నాకావిషయమై యేమియును తెలియదు.

భటు—(గులామ్నెత్తిపై తలగుడ్డలాగి) పోనీ నేను చెప్పమన్న పేర్లవారు భగవంతులాలా అను రైలుస్టేషను తగులపెట్టిరని చెప్పెదవా.

గులాం—అయ్యా, నేనట్టి యన్యాయము చేయజాలను.

భటు—నోరుమూయుము. అన్యాయమా (అని తలగుడ్డతో అతని చేతులు కాళ్ళు గట్టి చెట్టుకు వ్రేళ్ళాడదీసి 10 నిముషములుంచి విడుచుచున్నాడు.

(ప్రవేశము సేత్ గుల్ మహమ్మద్)

(ప్రవేశించి మోకాళ్ళమీద కూర్చుని నమాజుసేయుచుచున్నాడు)

భటు—(సమీపించి గడ్డముపట్టుకుని గుంజి లాగిగూబగుయ్యిమనేటట్లు చెంపమీదకొట్టి)

ఏప్రెల్ 6 వ తారీఖున సత్యపాల్ కిచ్లూగార్ల ప్రోద్బలము వల్ల ప్రజలను హరితాళమునకు పురిగొల్పితివని సాక్ష్యమిచ్చెదవా.

సేత్—అయ్యా, నేనట్టి తప్పుడు సాక్ష్యమియ్యజాలను.

భటు—అట్లయిన నీపని చెప్పెదను రమ్ము.

(అని బయటికి తీసికొనిపోయి అతని చెయ్యి క్రిందబెట్టి, ఆచేతిమీద మంచముకోడునుంచి, ఆమంచముపై 8 గురు భటులు కూర్చొనుచున్నారు.)

సేత్—(బాధకు తాళలేక) బాబూ మీరు చెప్పినపని చేసెదను; నన్ను విడువుడు. (అని కేకవేయును)

భటు—(అతనిని విడిపించి) ఇప్పటికైనను మేము కోరిన సాక్ష్యమిచ్చెదవా ?

సేత్—అయ్యా, అట్టి అబద్ధపు సాక్ష్యమిచ్చుటకు నా అంతరాత్మ యొప్పుట లేదు.

భటు—అట్లయిన నీపని చెప్పెదము రమ్ము. నీకింకను బుద్ధిరాలేదా.
(అని మరల యీడ్చుకు పోవుచున్నారు)

(ప్రవేశము లాల్ దేవిదాస్)

భ— (పోయి పట్టుకువచ్చి) నీవీసందులోగుండ ప్రాకిపోవలయును.

లాల్— ఏటికి!

డ— మా షెర్వుడ్డును మీరిచ్చటవమాన పరచినందుకు, నోరుమూసికొని ప్రాకుము.

లాల్—అయ్యా నేనేపాపమెరుగనే నన్నేలయిట్లు బాధించెదరు.

డ— నీవెరుగకపోయిన మీవారెవరో చేసియుందరు. త్వరగా ప్రాకుము (అని తుపాకిచూపించును.)

(లాల్ దేవిదాస్ పొట్టమీద ప్రాకుచు కొంచెముకాళ్లెత్తగా తుపాకితో పొడుచుచూ బూడ్సులతో తన్నుచు ప్రాకించుచున్నారు)

(ప్రవేశము కాహార్ చంద్, అంధుడు)

కాహార్—అయ్యా గుడ్డివాడికి కాస్తదారిచూపండి బాబూ. సందులోకుండా పోవలయును.

డ—నేను చూపించెదనులే రమ్ము. భటులారా ఇతనిని ప్రాకింపుడు.

భ—ఇటురా, నీవిటు పొట్టపై ప్రాకవలయును

కాహార్—అయ్యా, నేను గుడ్డిముండాకొడుకును. నన్నేలయేడిపించెదరు నేను ప్రాకలేను.

భ—శేట్ నోరుముయ్యి నీవుప్రాకితీరవలయును. లేదేని తుపాకి యిదునో (అతనుప్రాకుచుండ భటులు బూట్సులతో తన్నుచున్నారు)

(ప్రవేశము లాలాగణపతిరాయ్)

గణ—హరేరామ, హరేరామ-రామరామ హరేహరే,

భ—ఏయ్-యిటురా-నీవీసందులో ప్రాకిపోవలయును.

గణ—అయ్యా, నేనుదేవాలయమునకు పోవుచున్నాను.

డ—నాన్సెన్సు. క్రాల్ క్రాల్- ప్రాకుప్రాకు,

గణ—అయ్యా యిదేటి అన్యాయము. ఊరకమమ్మేల అవమానపరచెదరు ?

భ—నీవు ప్రాకెదవా- దెబ్బలుకావలెనా.

గణ—కటకటా, దేశమునకెన్ని యగచాట్లువచ్చినవి. మాకీదాస్యవిముక్తియెన్నడోగదా.

(భటులు బలవంతముగా ప్రాకించి, తన్నిపంపుదురు)

(ప్రవేశము భటులు ధీరసింగు వీరలాల్ లను పట్టుకువత్తురు)

భ—(డయ్యారుతో) మహాప్రభో, వీరిరువురును ధీరసింగు వీరలాల్ అను నిరువురు ప్రజాసామాన్యములో చేరిన రాజద్రోహులు. వీరు నిజముచెప్పుటలేదు. మాపై తిరుగబడుచున్నారు. వీరిచర్యలు చాల తీవ్రముగానున్నవి.

డ—భటులారా, వీరిరువురిచే సలాములుచేయించి ప్రాకించుడు, లేదేని కొరడా దెబ్బలు కొట్టుడు. (ధీర॥ వీర॥లతో) జాగ్రత్త

భ—(తుపాకిచూపించుచు) సలాముచేసెదరా లేదా!

ధీర—అయ్యా, మేమెవరికి సలాము చేయవలయును?

భ—డయ్యరుదొరగారికి

ధీర—బలవంతపెట్టి సలాముచేయించుకొనిన లాభమేమి?

భ—ఎక్కువగా ప్రశ్నలువేయుచో కొరడాదెబ్బలుతగులును. జాగ్రత్త

ధీర—మమ్ము కొరడాదెబ్బలుకొట్టినను ఏమిచేసినను సరే మేమేవిధమైన అగౌరవమైన కార్యమును చేయము.

భటులు—నీవెట్లుచేయవో చూచెదముగాక.

(భటులు వీరిరువురను గుడ్డలుతీసివేసి ముక్కోణమునకు కాళ్ళుచేతులు అంటగట్టి గుఱ్ఱపుకొరడాలతో కొట్టుచున్నారు)

(ధీరసింగు వీరలాలు "హరీ,హరీ, రామారామా కలియుగరామా, గాంధీనామా" అనుచున్నారు.)

భటుడు—(వారిరువురిని బయటికిగొనివచ్చి) ఇప్పటికైనను చెప్పినట్లు విందురా? మీప్రాణములపై మీకాశయున్నచో నీసందులో పొట్టపై ప్రాకిపోవలయును.

ధీర—అయ్యా, మాప్రాణములు పోయినను సరే మేమట్టిగౌరవహీనమగు పనిని చేయము.

డ—భటులారా, ఏమి యీజాగు. బలవంతముగా వారిచే ప్రాకింపుడు.

భటులు—[ధీరసింగును పొట్టమీద క్రింద పడవేసి, తుపాకిమొనలను చూపించి బెదరించుచు బూట్సుకాళ్లతో పొడుచుచు, ప్రాకమనుచున్నారు.]

ధీర—కటకటా- హాదైవమా మాకెట్టి గతిని గల్పించితివి.

ఉ॥ బుట్టితి మార్యవంశమున బొందితి మెంతొ యఖండకీర్తి చే
పట్టితి మెల్లసంపదలు, భారతమాత స్వగర్భమందు గ

న్నట్టి పవిత్రనందనుల మయ్యామొ నేటికి మాకు గల్గెనే
యిట్టి యసహ్యపుం గతు లిసీ! పడి చత్తుముగాని యోర్తుమే॥

భటులు—నోరు మూసికొనుము.

(అని యీడ్చుచున్నారు)

ధీర—(దయ్యారు వైపు చూచి) అయ్యా నీకింత యాగడము పనికి రాదు. మా భారత జాతిని యింత హీనముగా జూచుట నీకును నీజాతివారికిని శ్రేయస్కరముగాదు.

సీ॥ మీతాత ముత్తాత లేతాతలకు గూడ
నాగరకత నేర్పినాము మేము
మీకన్న ముందుగా మేల్కాంచినాము వే
దాంతాది మోక్షసాధనములందు
సకలవిద్యలు కళల్ సర్వశాస్త్రములు మీ
కన్న ముందుగ నేర్వగలిగినాము
దేహీయటంచు మా దేశంబు జేర రా
నిచ్చి వర్తకపు హక్కిచ్చినాము
తే॥ గీ॥ బలపరాక్రమ పౌరషంబులను మీకు
తీసిపోలే దికెన్నడు తీసిపోవ
మింటదిని యింటివాసంబులెంచినట్లు
నేను మమ్మింత హీనతం జూడదగునె॥

అయ్యా, మీరు నన్నెంతగా బాధించినను నేనెట్టి గౌరవ హీనమయిన పనులను జేయువాడను గాను. నాప్రాణముదీయుటకన్న మీరు నన్నేమియు చేయజాలరు. కావున బ్రతికియు బానిసత్వముకన్న వేరుగతి లేదు గావున నాయంతట నేనే యీతుచ్ఛప్రాణముల నర్పించుచున్నాను.

తే॥ గీ॥ అమ్మ! భారతమాత! గైకొమ్మ నా ప్రా
ణముల ధారవోతు నీపదములందు

నీదు గర్భంబునం బుట్టి నీకు మేము
చేయగల్గు యథాశక్తిసేవ యిదియె
హా! భరతమాత, హాతల్లి, హాధరిత్రి॥

(అని ప్రాణములు విడుచుచున్నాడు.)

భటు—(వీరలాలు వైపు చూచి) ఓరీ రాజద్రోహీ నీ తోటివాని గతి యేమైనదో చూచితివా. మేము చెప్పినట్లు పొట్టమీద ప్రాకవేని నీగతిగూడ అంతేయగును.

వీర—అయ్యా, మీకి దేటిపిచ్చి.

తే॥ గీ॥ జననమొందితి భరతవంశంబునందు
పుట్టిపెరిగితి పాంచాలభూమిలోన
వీరలాల్ పేరుబడసితి పృథ్విపైన
అట్టి నేను లోబడుదునే యిట్టిపనికి॥

దయ్యా—ఓరీ! ద్రోహీ; ఏమిదియో నీప్రలాపములు ప్రేలుచున్నావు. భటులారా, చూచెద రేమి?

(భటులు వీరలాల్‌ను బలవంతముగా క్రింద పడద్రోసి ప్రాకించుచున్నారు)

వీర—(బయటికివచ్చి) ఛీ-ఛీ, యెంత పాడుపని చేసితిని. పాపిష్టి దైవము నాజీవంబుల నేలగొనిపోవడయ్యె. ఈనీచపుపని చేయకముందే నాప్రాణములగొని మామాతృభూమి మానమును గాపాడనైతివిగదా శ్రీహరీ!

ఉ॥ ఎంతటిద్రోహమున్ సలిపి తెంతటి నీచము నాచరించి, తిం
కెంతవమానమౌ పనిని యేనొనరించి స్వజాతి కెల్ల కొం
డంత కళంక మేర్పరచితక్కట, ఛీ, యిక సిగ్గులేనటుల్
గొంతున ప్రాణమేటికి దుగోవెలి జేసెద భారతాంబరో॥

కటకటా!

సీ॥ ఈపాడుపనిజేసి నేపాడుజేసితి
భారతభువి గౌరవంబునెల్ల
ఈనీచమొనరించి నేనాశనముచేసి
తా రామకృష్ణుల ఖ్యాతినెల్ల
ఈదాస్యమునుజేసి నేదీసివేసితి
నార్యులపేరు ప్రఖ్యాతులెల్ల
ఈహీనతకులోంగి నేహరించితిని హైం
దవజాతి నైజప్రతాపమెల్ల
తే॥ గీ॥ నేటితోబోయె మాజాతి మేటితనము
నేటితో హైందవులశోభ నీటగలిసె
ఛీ! యికేల మాతృద్రోహి సిగ్గులేక
బ్రతికియున్నాడు వీరలాల్ భరతమాత॥

(అని భూమింగూలి ప్రాణములు విడుచుచున్నాడు)

దయ్యా—భటులారా, నేటికింక చాలును. పోవుదమురండు.(నిష్క్రి)......)

(ప్రవేశము పార్వతీపరమేశ్వరులు)

పర— తే॥ గీ॥ రండుసుతులార వేగస్వర్గంబుజేర,
మాన్యులార యోదేశాభిమానులార,
శూరులార యోపాంచాలవీరులార
రండు నాసన్నిధిని జేరియుండుడెపుడు॥

(అని పుష్పవాహనముపై వారలనిడుకొని పోవుచున్నాడు)

(తెరపడును)

---

4 వ రంగము.

(లాహోర్.)

కౌలనల్ జాన్సన్-భటులు.

జా—భటులారా, ఈసైనిక శాసన సమయమున లాహోర్ పట్టణమంతయు నాచేతిలో నున్నది. నాసైనికులగు మీపైనెవ్వ

డయినను ఒక్క బాంబువేసినయెడల, మీరుండు స్థలమునకు చుట్టుపట్ల 100 గజములలోపల నుండువారందరును ఒక గంటలో స్థలము విడిచి పోవలయుననియు, అట్లుచేయనియెడల నాస్థలమునందున్న యిండ్లను నేలగూల్చుటయు, మనుష్యులను చెఱబెట్టుటయు జరుగునని తెలియపరచితిని. కావున మీరెంత మాత్రమును వెరువక మీవిధిని మీరు చక్కగా నెరవేర్పుడు.

ఈ లాహోర్ పట్టణము కలనల్ జాన్సన్ పరిపాలనమునం దున్నంతవరకు నిచ్చట నెట్టి యరాచకమును సాగజాలదు. పాంచాలదేశములో నెచ్చటను ప్రభుత్వముపై తిరుగబాటు జరుగకుండ జేయుటకై యీ లాహోరులోగూడ సైనిక శాసన మవుసరము. కావున, భటులారా, మనము చేయవలసిన పనిని మీరు చక్కగా గ్రహించవలయును. పట్టణమునందలి బండ్లు, మోటారుకార్లు వగయిరా వాహనములు మన యుత్తరువు లేనిదే విచ్చలవిడిగా తిరుగరాదు. వీటిమూలమున ఆందోళనాపరులు తమ యిష్టమువచ్చినట్లు ప్రయాణములు చేయుచుందురు. మరియు తుపాకు లున్నవారి లైసన్సులు తగ్గించవలయును. ఈ నగరమునం దున్న 'బాద్షాహి' అను మశీదులోనికి హిందువులు పోగూడదు. అట్లు పోయ్యే యెడల మశీదు మూసివేయబడును. నేరస్థులకు జైలు శిక్ష చాలదు. జైలులో వారు హాయిగా కూర్చుందురు. సాధ్యమైనంతవరకు నేరస్థులను కొరడా దెబ్బలతో దండించవలయును. ప్రజలెవ్వరును తరుచుగా రైళ్ళమీద ప్రయాణము చేయరాదు. ఈ విషయములో ప్లీడరు గుమాస్తాలు నౌకరీలు ప్రత్యేకము జాగ్రత్తగా నుండవలయును. ఈవిధముగా గడు జాగరూకులై మీరు వర్తింపవలయును. విద్యార్థులవిషయ

ములో నేనే ప్రత్యేకముగా పని జేసెదను. మీరిక సత్వరము మీపనికి పోయి చక్కగా నెరవేర్చుడు.

భటు—చిత్తము. చిత్తము. (నిష్క్రమింతురు.)

జాస్స—డయ్యరు, ఓడ్వాయరుల పరిపాలన కెందును తీసిపోక నా రాజ్యమునందును మిక్కిలి చాకచక్యముగలిగి మెలంగెదను. ఇంక అరాజకమెట్లు నశింపదో జూచెద గాక.

(నిష్క్రమించును.)

౫-వ రంగము.

[ప్రవేశము: వివాహమహోత్సవము- ఊరేగింపు- పెండ్లిపాలకీ మేళతాళములు- పురోహితులు ముత్తైదువులు వగయిరా]

(ఇచ్చట నాటకరంగముపై సన్నాయి మేళముతో బొమ్మల పాలకీ యూరేగింపును జూపుట సమంజసము)

[ఊరేగింపు రంగముపై నాపి సొగసుగా సన్నాయిమేళము సేయుచుండగా]

(ప్రవేశము యిద్దరు భటులు)

1-భటు—ఇచ్చట నెవ్వరోగుంపుగూడి యున్నారు. వీరెందరుందురో చెప్పగలవా?

2-భటు—పదిమందికన్న యెక్కువేయుందురు.

1-భటు—అట్లయినవారిని తక్షణమే "అరెస్టు" చేయుదమురమ్ము.

(వారిని సమీపించి పాలకీమోయువారిని పట్టుకొని)

అరే తక్షణము పాలకీని క్రిందదింపుడు.

2-భటు—(సన్నాయి వాయించువారిని, పురోహితులను కొరడాతో కొట్టుచున్నాడు)

(పెండ్లివారందరు చిందర వందరయై పారిపోవుచున్నారు)

పెండ్లివారు—అయ్యో ఇదిఅన్యాయము అన్యాయము. (అని కొట్టుకొనుచున్నారు)

పెండ్లి పెద్ద—అయ్యా, ఇదేటి అన్యాయము. మేమిచ్చట యేసభను జేయుట లేదు. వివాహమహోత్సవమును జేసికొనుచున్నాము. దయయుంచి మాజోలికి రాకుడు.

1-భటు— అది యంతయు మాకు తెలియదు. పదిమందికన్న యెక్కువమంది గుంపుగూడినయెడల వారిని అరెస్టు చేయుమని మాదొరగారి యాజ్ఞయైనది. కావున మిమ్మందరిని అరెస్టు చేయుచున్నాము.

2-భటు—అన్యాయమో గిన్యాయమో మాకు తెలియదు. పారిపోయెదరేని మిమ్ము తుపాకులతో కాల్చవలసివచ్చును. కావున నిలువుడు.

(అని పెండ్లికొమరునికిని, పెండ్లిపెద్దకును; పురోహితునకును సంకెలలు దగిలించి పట్టుకు పోవుచున్నారు).

పెండ్లికొడుకు—

మ॥ అకటా! మాగతి యెట్టకేల కిటులన్యాయంబుపాలయ్యె, నో
చుకొనన్ లేదొకొ పెండ్లికార్యమునకున్! చోద్యంబిదే రాజ్యమో
యొకనిర్బంధముకాదు, కాదొక దురుద్యోగంబు, వేరీతులన్
సకలోత్కృష్ట సురాగతంబులమమున్ బాధింతురో దైవమా!॥-

కానిమ్ము. కానికాలమున కష్టములెన్నైనను భరియించవలయునుగదా. ఇదియును కొంతమేలునకే.

సీ॥ "బంధముల్ వారెంత బాగుగబిగియింతు
రల్కగా మనబంధమపుడె తెగును
కన్నులెంతగ రక్తకాంతి వారికిగాంచు
మనకనుల్ దెరిచెడు మార్గమదియె

గర్జవారెంతగా గావింతురో నిద్ర
యంతలో మేల్కాంతు మరయ మనము"
అన్యాయమెంత వారాచరించెదరంత
న్యాయం బనాయాశమై లభించు
తే॥ గీ॥ వారు దౌర్జన్య మభివృద్ధిపరచుకొలది
మనకు సహనంబు కుదిరెడుమాటనిజము,
చెరువునిండంగ నిండంగ పొరులునట్లు
కష్టములు హెచ్చుకొలదిని గలుగుసుఖము॥

(నిష్క్రమింతురు.)

౬-వ రంగము.

(లాహోరునగరములో నొకవీధి, డి. ఎ వి కాలేజిగృహము కళాశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉందురు తలుపుమూసి యుండును.)

(ప్రవేశము జాన్సన్-భటులు)

జాన్స—భటులారా, ఈప్రకటన కాగితములను ప్రతియింటివాకిటికి నంటించి, ఆకాగితములు చించివేయబడకుండ జూచుబాధ్యత ప్రతియింటి యజమానునిపైనను విధించుడు. అట్లు నడుచుకొననివారందరు "అరెస్టు" చేయబడుదురనిగూడ తెలియ జేయుడు.

(భటులుకాగితములు తీసికొని యిండ్లగోడలకంటించుచున్నారు)

జాన్స—భటులారా, యిదిగో ఆ డి. ఎ. వి. కళాశాలగోడపై బాగుగా నంటించుడు. ఈకళాశాల విద్యార్థులు మనస్త్రీలనుజూచి నవ్వి రసియు, ఇంకననేకవిధముల నల్లరులుచేయుచుండిరనియు నాకు తెలిసినది. మీపనిని చక్కగా నెరవేర్చుడు. నేను మరల వచ్చిచూచెదను. (అని నిష్క్రమించును)

(భటులు కాలేజిపై ప్రకటన నంటించి, వరుసగా నంటించుకొనుచు పోవుచున్నారు) (నిష్క్ర......)

(ప్రవేశము-బాటసారి)

బాట—ఈకాగితము లేమికాగితములో! కంపెనీకాగితము లేమో యింటికి తీసికొనిపోయి చదివించుకొనెదం.

(అని కాలేజిగోడమీద కాగితముచించి తీసికొనిపోవుచున్నాడు.)

(నిష్క్ర......)

(ప్రవేశముజాన్సన్-భటులు)

జాన్స—(కాలేజిపై పుజూచి) ఆహా, యేమిది! తక్కినప్రకటనలన్నియు నుండియు ఈకళాశాల గోడపై ప్రకటన లేదయ్యె. దీనికెల్ల నీకళాశాలావిద్యార్థులును ఉపాధ్యాయులును కారణమని యెంచెదను. కావున భటులారా. ఈకళాశాలలో నున్నవారందరిని బంధించి శిక్షించుదము రండు.

(అందరును తలుపుతెరుచుకొని కళాశాలలోనికి ప్రవేశించుచున్నారు.)

(లోపల ఉపాధ్యాయుడు పాఠముజెప్పుచుండ విద్యార్థులాలకించుచున్నారు, జాన్సన్ వారిని సమీపించి)

జాన్స—ఈకళాశాలలోనున్న మిమ్మందరిని నేను అరెస్టుచేయుచున్నాను. మారుమాటాడక మీరందరును లేచి బయలుదేరుడు.

ఉపా—అయ్యా, విషయమును దెలుపకయ, న్యాయాన్యాయవిచారణసేయకయు తామింత తొందరపడుట పాడిగాదు. మేమే యపరాధమును చేయలేదు.

జాన్స—మాకు అవి యన్నియు తెలియవు. మీకళాశాల గోడకంటించిన ప్రకటనను భద్రపరచెడు జవాబుదారీ మీయందున్నది.

మీరుదానిని గాపాడుటకు మారుగా మీలోనెవరో ఆపత్రిక టనను చించిపారవేసినట్లు నాకు తెలిసినది. కావున మీకాలేజిలోనుండు ఉపాధ్యాయులను, విద్యార్థులను అందరిని అరెస్టు జేయుచున్నాను. ముందు మీరు లేచి బయటికి నడువుడు.

విద్యార్థులు—శ్రీమహాత్మాగాంధీకి జేయ్. శ్రీభరతమాతకు జేయ్.

(అని లేచి బయటికి వచ్చుచున్నారు.)

[అందరు బయటికి వచ్చినతరువాత]

జా—మీరందరు ముందా మండుటెండలో నిల్చియుండుడు.

(అందరును నిల్తురు)

యిక్కడనుండి మీరందరు ఈమండుటెండలో మూడుమైళ్లు నడిచి ఈ నగరదుర్గమును జేరి, అచ్చట రెండురోజులు ఖైదులో నుండవలయును. అప్పటికైనను మీరందరు నికముందు జాగ్రత్తగా నుందుమని తగిన నమ్మకమును గలిగించెదరేని మిమ్ము విడిచిపెట్టెదను. అటుపిమ్మట ప్రతిరోజును మండుటెండలో వచ్చి రోజుకు నాలుగు సారులు చొప్పున మూడు వారములవరకు హాజర్హు పట్టీ యిచ్చుచుండవలయును. ఈవిధముగా విద్యార్థులందరు చేయవలయును. ఇంక మీరు నాతో వాగ్వివాదము సేయక మీ అయిదువందలమంది తత్క్షణము కోట దగ్గరకు నడువుడు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు—జేయ్ శ్రీ మహాత్మగాంధీకి జేయ్.

[మండుటెండలో రామనామ స్మరణసేయుచు భటుల వెంట కోటకు నడుచుచున్నారు.]

(అందరు కలసి)

కీర్తన.

రామా రామా రామా కలియుగరామా గాంధీనామా॥
మండుటెండలో నడువలేము మాయండనుండుమీ యండజయానా,
దుండగమున మమ్మెండలోనరా రండని బిలిచెడు గండువారిచే
గండము గావుము॥ రామా॥
నేరము గీరము జేసియెరుంగము; ఊరక మమ్మీ తీరున సేయగ
లేరు దిక్కు మేమేమి సేతుమీ మొరాలకింపుము,
రామా రామా రామా॥

(తెరపడును) (నిష్క్రమింతురు)

పాంచాల పరాభవము

చతుర్థాంకము.

రంగము - చెరసాల

(దీనయై బంధించబడిన పాంచాలమాత చీరె చెరగు బట్టి డయ్యరు నిల్చి మీసముల దువ్వుచు)

డ — హే, పాంచాలమాతా! చూచితివా నాప్రతాపము. నీవును నీపుత్రులెల్లరును నాచేతిలో జిక్కియున్నారు. ఇంక నీ యిష్టమైన యాటలాడుటకు వీలు లేదు. ఇప్పటికైనను మాప్రభువునకు లొంగినోరెత్తక పడియుండెదవా లేదా?

పాం-మా — అయ్యో! మీరును మీప్రభువునకును నాపై నింతటి పగ యేటికి? మీరీదేశమునకు వచ్చినప్పటినుండియు నాపుత్రులెన్నియోసారులుమీకు సహాయభూతులై నిలువబడియున్నందుకా? మీరాజ్యమునకుగొప్ప గొప్ప ముప్పులు వాటిల్లినప్పుడు గూడ నాపుత్రులు మీకాధారమై నందులకా? ఇంక నాపై మీకింత పగయేటికి?

సీ॥ తీవ్రమైన సిపాయి తిరుగబాటుననాడు
ధీరులౌ సుతులె యాధారమైరి
కొండలన్ నివసించు ఘూర్ఖులనోడింప
శూరులౌ సిక్కులాధారమైరి
అఫ్ఘనిస్థాన్ పర్షియాది వైరిబృం
దము నాపసేనె యాధారమైతి

జర్మనీతో గొప్ప జగడంబు గెలువంగ
నాసుతుల్ దిక్కయినారు మొన్న

తే॥ గీ॥ స్వీయవిషయంబులొక లెక్క సేయకుండ
అర్థమును ప్రాణమునుమీకె యర్పణంబు
జేసితిమి, యిన్నివిషయముల్ త్రోసివేసి
కడకు మీరింతపనికి పాల్పడగ దగునె॥

ఇన్నివిషయములను మరచి నన్నిట్లుభాధింపపాడియా! అయ్యో! నాస్థితిని దలంచుకొనిన నాహృదయము దహించుకొని పోవుచున్నది. కటకటా! ఎంతహీనదశకు పాలైతిని!

తే॥ గీ॥ నలుగురొకచోట గూడంగ వలనపడదు,
స్వేచ్ఛగా మాటలాడంగ వీలులేదు
తోచినది వ్రాసి ప్రకటింప దోషమగును
భజన లుత్సవములు సేయపనికిరాదు,
ఇష్టమగు చోటికేనియునేగరాదు,
కటకటా! యెట్టి నిర్బంధకములునాకు॥

అయ్యో! ఇంకెన్నటికి నాకువిముక్తి! నేనెవ్వరితో జెప్పుకొందును. నాకు దిక్కెవ్వరు!

డ — ఛీ, మూర్ఖురాలా, యీదొంగ వలపులచే నామనస్సు రంజింప జూచుచున్నావా?

తే॥ గీ॥ వీడుడయ్యరితడు మోసపోడు, నీదు
దొంగటక్కులలోజిక్కి క్రుంగిపోడు,
పిచ్చిబెదరింపులకు వీడుబెదరిపోడు,
కాచుకొమ్మింక దిక్కెవరో జూచుకొమ్ము॥

(అని వస్త్రమునుబట్టి లాగుచున్నాడు. ఇచ్చట వస్త్రమును లాగుట అవమానించుటయని యెరుంగునది.)

పాం॥ మా॥ ఆహా! ఎంతమాటబల్కితివి! ఇంతబ్రతుకు బ్రతికి యింటి
వెనుక జచ్చినన్నట్లు నాకు దిక్కు లేరా! లేరా! నిజముగా లేరా
లేరా-లేరా

శా॥ ఓనాధర్మజ భీమసేన నకులా యోయర్జునా! దుర్భరం
బౌనాదుస్థితిమాన్ప రారె, యలనాడజ్ఞాతిన్ని గౌరవుల్
మానంబూడ్చిన నూరకుంటి రిపు డమ్మాంద్యక్రూర భవన్మాత న
న్నీనానా యగచాట్లబెట్టినను రారే నన్నురక్షింపగన్॥

హా! దైవమా, యింకను రారేమి!

సీ॥ కొండలనైన్ననను పిండిపిండిగగొట్ట
జాలు భీముండైన యేలరాడొ
ధర్మవిరుద్ధమెంతయు సైపలేని ధ
ర్మజుడైన నేడింక రాడదేమొ
గాండీవమున్ బూన గగనంబుగడగడ
లాడించు నర్జునడైన రాడె
తనభక్తిచే కృష్ణుదయను సాధించిన
ద్రౌపదియైనను రాదదేమి

తే॥ గీ॥ ఇందరేటికి నెల్లరినేలుప్రభువు
సర్వమయుడా జగద్గురు డుర్వినేలు
మాప్రభువు దుండగంబుల మాన్పుటకయి
వేగ రాకున్న వాడేమి వింతనేడు॥

హా! దైవమా (అని ధ్యానించుచున్నది.)

(తెరలో)

ఆకాశవాణి—ఓపాంచాలమాతా, నీవుదుఃఖించవలదు. నీపుత్రులగు
పంచపాండవులైదుగురును వరుసగా నెహ్రూ, షౌకతాలి, లజ
పతిరాయ్, దాస్, మహమ్మదాలీలుగా యీయుగంబునబుట్టి
నీచింత కరుదెంచుచున్నారు. దుఃఖించవలదు దుఃఖించవలదు.

(ప్రవేశము-నెహ్రూ, షౌకతాలీ, దాస్, మహమ్మదాలీలు)

(భీమునివలె షౌకతాలీ గదనెత్తి తీవ్రకోపముతో)

షౌక—

శా॥ ఓరీ! యెవ్వడ వీవు నిర్భయముగానున్నావు, దిక్కెవ్వరున్
లేరంచున్ దలపోసితే, నిలువుమోరీ, నీచగర్వాంధ, నీ
బీరంబున్ వెలిజేసి నీశిరమిదే వ్రేవక్కలన్ జేతు, ఆ
ధారంబున్ననుజూచుకొమ్ము తులువా దౌర్జన్యమున్ జేసెదే॥

(అని గదయెత్తి పైకి దుముకగా ధర్మరాజువలె నెహ్రూ
షౌకతాలీ చేయిపట్టుకొని)

నెహ్రూ—సోదరా, శాంతింపుము, శాంతింపుము.

తే॥ గీ॥ అన్నిటి భరించి జగమేలు ననఘ మూర్తి
ఈశ్వరుండుండ మన యత్నమేటికయ్య
ధర్మ మిలనిల్చు నిలువ దధర్మ మెపుడు
నాగ్రహింపకు తమ్ముడా, యాగుమయ్య॥

శాంతమును వీడి దౌర్జన్యమునకు గడంగుట పాడిగాదు.
అన్నిటిని భరించి దుష్టశిక్షణయు భక్తరక్షణయు సేయు పర
మేశ్వరుండుండ మనమేల తొందరపడవలె. అధర్మము దాని
యంతట నదే నశించును. కావున తొందరపడవద్దు.

(షౌకతాలీ, కష్టముతో వెనుకకు తగ్గుచున్నాడు)

పాం-మా—ఆహా, తనయులారా, సమయమునకు వచ్చి నాకు పర
మానందము గలుగజేసితిరి కాని నా యర్జునుడైన లజపుత్రు
డేలరాకుండె?

షౌక—తల్లీ, యర్జునుడు లేనందున కొరతవడి యూరకున్నామని
తలంచుచుంటివా? ధర్మపాశములజిక్కి యూరకుండవలసె
గాని యీదుర్మార్గమడంచుటకై నేనొక్కడనే చాలనా?

పాం-మా — తనయా నీప్రతాపము నేనెరుంగననిగాదు. నీతమ్ముండేల గాకుండెనో తెలియక ప్రశ్నించితి.

నె — మాతా, అర్జనుండశ్వమేధమునకేగి జయభేరి మ్రోగించి ప్రాపంచకయాత్రసలిపి వచ్చినట్లు నీ లజపుత్రుడు పరదేశయాత్ర చేసి, భారతదేశౌన్నత్యమును చాటి మరల నీసాన్నిధ్యమున కరుదెంచుచున్నాడు. దూరదేశమునసుంటచే కొంచెమాలస్యముగావచ్చురు.

డ — పాంచాలమాతా, నీపుత్రులను జూచినేను జడిసితిననియెంచితివా. ఓరీరాజద్రోహులారా! మీరుమట్టుకు నాకొకలెక్కయనుకొన్నారా? దేశమున నెచ్చటివారి నచ్చటనే బంధించివై చెదను. మీరేమిచేసెదరో చూచెదరుగాక. ఓరీభటులారా, వీరినావలకు నెట్టుడు. పాంచాలమాతా, నీవరుదెంచినమాత్రముననే నేనువెరచితి ననుకొంటివిగాబోలు ఇంకనిపుడు నీకుదిక్కెవ్వరో చూచుకొనుము (అనిమరల వస్త్రములాగుచున్నాడు.)

పాం-మా — ఏమీ! నిజముగా నాకికదిక్కు లేనేలేరా? తనయులను నిర్బంధించినమాత్రమున నాకుదిక్కుండరా ఉండరా ముమ్మాటికినుండరా హా! పరమేశ్వరా! హా! ద్రౌపదీ మానరక్షకా! హా! శ్రీహరీ!

మ॥ అకటా దిక్కుదిబాసిలేని గతినే నల్లాడ దిక్కెవ్వరూ రకపాపాత్ములు భారతీ యయువతీ రత్నంబుల్ క్రూరచర్యకు పాల్జేసి యగౌరవంబు సలుపన్ న్యాయంబె? హా! దీనరక్షక! పాంచాలికి జూపినట్టి కృప కృష్ణా! నాపయిన్ జూపవే॥

అనుధ్యానముచే తన్మయత్వమునొంది మూర్ఛిల్లుచున్నది. బాలకృష్ణుడు మురళీనాదము సేయుచు దర్శనమిచ్చుచున్నాడు)



[ప్రవేశము బాలకృష్ణుడు]

కీర్తన — తోహార

బా-కృ — తలచుకొనుడు జనులారా నన్ను దైవమువేరే లేడనుచు తలచినతలపుల ఫలితముగలుగును దర్శనమిచ్చెద నీ విధము॥

1 మలినరహితనెమ్మనముల నన్నెవ రిలలో తలచిన వారలకు సులభముగానే నలవియవ్వెదను కలుషమ్ముడంచెద నిశ్చయము॥ తలచు॥

2 గలకష్టంబుల దొలగించగనే కంకణమును గట్టితిని ఖలులదుర్మదుల కటికి కిరాతుల గర్వమడంచగ బూనితిని॥ దలచు॥

3 కలియుగమునసే గాంధిరూపమున గనపడుచుండెదమనుజులకు సలలితశాంతుడు గాంధి మహాత్ముడు దెలిపెడు విధమున గలుగునుసు మోక్షము॥ తలచుకొనుడు॥

మ॥ ఇదియే నే జనియించినట్టిస్థలమిందెన్నాళ్ళకున్ వచ్చితియ్యాదినేరస్థులకున్నికపట్టని యసహ్యంబెంతమాత్రంబుకాదిదినేరస్థుల బాగుజేసి ధరసన్యాయంబుబోగొట్టి నమ్ముదమున్ గూర్చెడు చంద్రశాల, యిదెనా పుట్టిల్లు గన్గొంటిరే॥

అమ్మా! పాంచాలమాతా, నీవింతదుఃఖించుచుంటివి దేటి ఆశ్చర్యము. నీవు చెరసాలవాసమున నుండవలసివచ్చినందుకై చింతిల్ల దగదు. ప్రపంచమున మహాపురుషులు చెరసాలనివాసముచేసినపుడెల్ల,

నేను భువిలో నవతారమెత్తి ధర్మసంస్థాపనం బొనరించుచున్నాను. అయ్యది యెట్లనిన,—

సీ॥ క్రూర హిరణ్యాక్షుగూల్చుచో భూదేవి
పాతాళమను చెరం బట్టబడియె
గర్వాంధుని హిరణ్యకసిపు దున్మెడు వేళ
ప్రహ్లాదునికి ఖైదు ప్రాప్తమయ్యె
చెనటి రాక్షసు రావణునిగూల్పవలసిన
సీతయే చెరలో వసింపవలసె
కటికిమూర్ఖుని కంసు గడతేర్ప దేవకీ
వసుదేవులకు జైలువాసమయ్యె
తే॥ గీ॥ ఇన్ని యేటికి, భువి పాపమెచటనైన
"జైలు" వలన సాంతముగ నాశనము జెందు,
నేడు లభియించెనమ్మరో నీకు జైలు
బానిసత్వవిముక్తి సంప్రాప్తమగును॥

కావున నీవు దుఃఖింపవలదు. నీమానరక్షణమునకును, నీకష్టంబు లీడేర్చుటకును, ఔసరమైనపుడెల్ల నన్ను దలచుకొనుము. గాంధిరూపమున నీకు దర్శనమిచ్చెదను. కావున నీవిక చింతింపకుము. నీయిక్కట్లన్నియు త్వరలో నీడేరును.

(కృష్ణుడు అంతర్ధానమై గాంధిరూపమున మరల ప్రవేశించి రాటముద్రిప్పుచు వస్త్రము నిచ్చుచున్నాడు)

[వస్త్రములాగుచున్న డయ్యాడు పారి పోవుచున్నాడు]

పాం-మా—(మేల్కాంచి) హా! మహాత్మా- హాకృష్ణా- హాగాంధి- నీ దివ్యస్వరూపమును జూచి ధన్యురాలనైతిని.

గాంధి—మాతా, వెరువకు. వెరువకు. ఈపవిత్రమైనయంత్రంబువలన నీమానమునుగాపాడుకొందువు, నీ గౌరవమును నిల్పుకొందు

వు. నీస్వేచ్ఛ నంపాదించుకొందువు. నీస్వశక్తిని యాషిపరుచు కొందువు; మరియు

సీ॥ ఈరాటపుఁ జక్ర మా రామచక్రమై
సీమయంత్రాసురు చెండివైచు
ఈరాటపుఁ గదు రా రామ బాణమై
పరదేశ వర్తకాసురుని జంపు
ఈరాటపుఁ నూలు శ్రీరాము వింటిత్రా
డై మోగి దుష్టరాజ్యముఁ గలంచు
ఈరాటపుఁ దార మా రాము దీక్షకం
కణమై యధర్మంబు నణచివైచు
తే॥ గీ॥ రాటమే రామునర్ధాంగలక్ష్మి సీత,
రాటమిలవేల్పు, రాటమే రాజ్యలక్ష్మి
రాటమే సర్వసుఖముల కాటపట్టు
రాటము స్వరాజ్య సాధకరాటమహహా !

దేవీ, రాటమువలన నీకెంతయో మేలుకలుగును.

మరియును దాస్యవిముక్తి గావించు నీధర్మయుద్ధము నకాల కర్మము ననుసరించి కొన్నియిక్కట్లు గలుగును. అందు చెరసాల శిక్ష మొట్టమొదటిది. ఆశిక్షననుభవించుట మనమత్యంత సంతోషముగ సేయవలయును. ఏలననిన.

మ॥ మరువంబోకుము కృష్ణమూర్తికిది జన్మస్థానమంచుఁ, బరా
త్పరుడే యీచెరసాలలో జననమొందఁ మర్త్యులావారి కా
చెరవాసం బొనరింప హేయమగునే? చింతింపగానేల నీ
ధరణీసేవకులెంతకైన గడుసిద్ధంబైన క్షేమంబగుఁ॥

మరియు నీచెరసాలవాసంబు వలన ననేకవిధముల లాభము లున్నవి.

సీ॥ గలగల నినుపసంకెలలు తాళము వేయ
శ్రీరామ భజనను సేయవచ్చు
ఇతరవ్యాసంగంబులేమియు లేకుంట
దైవముఁ స్థిరబుద్ధి దలపవచ్చు
వ్యావహారికమందు పాల్గొనకుంటచే
విశ్రాంతిగా బుద్ధి పెంచవచ్చు
పలుబాధ లనుభవింపగ పిథియూటచే
కష్టానుభవ మెంతొ గాంచవచ్చు
తే॥ గీ॥ కటికి నిర్బంధవాసమే గలుగుగాన
స్వేచ్ఛగానుండ నభిలాష పెచ్చుపెరుగు
నిన్నివిధముల లాభంబులున్న వహాహా!
కృష్ణజన్మస్థలము జైలుగృహమునందు॥

కావున కారాగృహవాస మతివ నాహ్లాదముతో స్వీకరింపవలయును. సర్వదా స్వశక్తిపై నాధారపడియుండ వలయును. మరియు,

తే॥ గీ॥ మనుజులము గాజనించి యే మనుజునికిని
వెరువగూడదు, ధర్మంబుమరువ దగదు
పైన పరమేశ్వరుని జూచిభయము జెంది
సర్వదా శాంతి మార్గానజనుట శుభము॥

తల్లీ సత్యాగ్రహవ్రత రహస్యము లివ్వియే. ఇట్లు పరులపైనాధారపడక మన స్వశక్తితో మెలగుటయే మనకు మోక్షదాయకము. ఈ నూత్నపథంబున నీవప్పుడే కొంతజయము గాంచితివి. కష్టములెన్నియోగల్గిన వనుమాటవాస్తవము. అయినను నిర్బంధితులైన నీపుత్రులు ఆలీసోదరులు, లజపతిరాయి మున్నగువారు నిర్బంధవిముక్తులైరి. కొలదికాలములో నీకుగలిగిన దురంతములను విచారించుటకొక న్యాయసంఘము బ్రిటీష్ ప్రభుత్వము వారిచే నియమింపబడుననితోచు

డిని. దీనివలన నెక్కువ ప్రయోజనము లేకపోయినను నీవుపట్టినపట్టువిడువక ధైర్యముతో ప్రవర్తింతువేని నీవింకను జయముగాంతువు. నీకౌసరంబైనపుడెల్ల నీసేవకు నేను సంసిద్ధుడనైయున్నాను. నేనిక సెలవుగైకొనెద. సర్వదా హీరమాత వైవర్తింపుము. మేమిదేపోయి ధర్మరాజుబోలు నెహ్రూమహాశయుని అధ్యక్షతక్రింద అమృతసరమున జాతీయమహాసభనుగావించి కర్తవ్యము నూహించెదము. నీయవమానము దొలగించు ప్రయత్నములన్నియు జేసెదము. మాతా,

తే॥ గీ॥ నీపరాభవాగ్ని నిరూపుమాపకున్న
మేమొక మనుష్యులమె, మాదిమేటి బ్రతుకె?
మాప్రతినయిదే పాంచాలమాత, నీదు
మానరక్షణ సేయకే ప్రాణములను
గలిగియుండము భారతీయులమెయైన॥

కావున, సోదరులారా, మనము సత్వరముపోయి మన మన ప్రయత్నములసేయుదము రండు. పాంచాలమాతా, నీవిక విశ్రాంతనుండుము

(అందరు నిష్క్రమింతురు)

(తెరపడును.)

పాంచాల పరాభవము

పంచమాంకము.

---

1 వ రంగము.

(ప్రవేశము దేశసేవకుడు దేశభక్తుడు)

దే-సే—ఏమండీ, దేశభక్తుడుగారూ, విశేషములేమైనా విన్నారా?

దే-భ—ఏమున్నవి. మనసార్వభౌముని ప్రత్యేక కటాక్షమువలన ఆలీ సోదరులును సత్యపాలు కిచ్లూ మొదలైన పంజాబు నాయకులును విడుదల చేయబడిరి. వీరిరాకకై జాతీయమహాసభ కాంగ్రెసు రేపటివరకు నాపబడినది.

దే-సే—అయితే ఈసార్వభౌముని కటాక్షమువలన అమెరికాలోనున్న లజపతిరాయిగారు, పుదుచ్చేరిలోనున్న అరవిందఘోషుగారు గూడ విడుదలచేయ బడుదురా?

దే-భ.—అవును. అట్లేఅగునని నేనుతలంచెదను. లజపతిరాయిగారిక కొద్దిరోజులలో స్వదేశమునకు తప్పకవత్తురు.

దే-సే—ఈవిషయము సరేగాని, ఈనూతన సంస్కరణ చట్టమును గురించి నీయభిప్రాయమేమి?

దే-భ—నాయభిప్రాయమేమున్నది- మితవాదులీచట్టముపై చాల నాశబెట్టుకొని, ఇదియే వారినిరంతరకృషికి తగిన ఫలితమనియు, దీనివలననే మనము స్వరాజ్యమును సంపాదింతుమనియు నభిప్రాయపడుచున్నారు. జాతీయవాదులెవ్వరునీ విషయములో యుత్సాహము గలిగియుండలేదు. తిలక్‌గారు మట్టుకు నూతన

చట్టవిషయములో ప్రభుత్వమున కన్యోన్యసాయము చేతునని తంతివార్తనిచ్చెనట.

దే-భ— అట్లయిన యీవిషయములో అమృతసరమునందు తీవ్రమైనచర్చ జరుగునన్నమాటే

దే-భ— ఆ. నిశ్చయముగా: బిపిన్ చంద్రపాలుగారు సంస్కరణ చట్టమును బహిష్కరింపమని చాలపట్టుదలతోనున్నారు. మదనమోహన మాలవ్యా మహాత్మగాంధి గార్లు నూతనచట్టము నంగీకరించవలెననియు, ప్రభుత్వమునకు సహాయము చేయవలెననియు పట్టుదలతోనున్నారు. అందువలన చర్చచాల తీవ్రముగా జరుగును.

దే-సే— అయినను పరవాలేదులెండి పెద్దతలకాయ తిలకుగారున్నారు కాబట్టి అన్నివిషయాలు చక్కబెట్టుతాడు.

దే-భ— చివరకు అంతే లెండి. అయినప్పటికి చర్చమట్టుకు చాల తీవ్రముగానుండక తప్పదు. మనముపోయి వేదికకు సమీపములో కూర్చొనవలయును. త్వరగా పోవుదమురమ్ము.

దే-సే—అగ్నిహోత్రమునకు ఆద్యంపోసినట్లు, వీరికితోడు కడుపులోమండియున్న ఆలీసోదరులు, కిచ్లూ సత్యపాలుగార్లుగూడ వచ్చెదరు. కావున యీకాంగ్రెసుసభకు పోయితీరవలయును. త్వరగా బోవుదము రమ్ము. (నిష్క్రమింతురు)

2-వరంగము.

అమృతసరకాంగ్రెసు మహాసభ.

మోతీలాల్ నెహ్రూగారు అధ్యక్షులు.

తిలక్- గాంధి- మాలవ్యా- పాల్- జితేంద్రలాల్

బెనర్జీ, బెశెంటు, శర్మ, శాస్త్రి.వగయిరాలు వేదికపై.

స్వామిశ్రద్ధానంద ఆహ్వానసంఘాధ్యక్షుడు.

స్వామి— తే॥ గీ॥ దేశసంక్షోభ మడగింప దీక్షబూని
సర్వమునకు సంసిద్ధులై సాగివచ్చి
నట్టి దేశాభిమానులారా నమోస్తు.
స్వాగతమొసంగుచుంటి నా శక్తికొలది॥

మహాజనులారా నానాప్రాంతములనుండియు మిక్కిలి శ్రమ దీసికొని విచ్చేసిన మిమ్మెల్లరను జూడనాకు పరమానందముగల్గుచున్నది. కానిసమయము సంతోషించుటకు దగినదిగా నుండలేదు. ఆవిషయమును దలచుకొనిన గుండెబ్రద్దలయి పోవుచున్నది. పంజాబునందు రక్తప్రవాహములింకను తడియారలేదు. స్త్రీశిశువుల యార్తనాదములింకను మారుమ్రోగుచున్నవి. ఎచ్చటజూచినను మరణచిహ్నములే గనిపించుచున్నవి. ఈవిషయములు మనకు మరుచుదమనినను మరుపుకు వచ్చుటలేదు. దీనికి యంతకును కారణము శ్రీమాన్ మైకేలు ఓడ్వాయరుగారు—

సభలో—"శ్రీమాన్" తీసివేయుడు తీసివేయుడు"

సరే— శ్రీమాన్ అనుపదమును తీసివేయుటకు నాకేమియునభ్యంతము లేదు. ఓడ్వాయరుగారి పరిపాలనమే యీదురంతములకు కారణమనినేను గట్టిగా చెప్పగలను.

ఈవిషయ మిట్లుండ నూతన సంస్కరణ చట్టమును మనకు ప్రసాదించిరట, ఒకచేత చెంపపెట్టుచు ఒకచేత అరటిపండునిచ్చు

నట్లున్నది. ఈవిషయములన్నియు దేశసేవాధురంధరులైన మీచే పరిష్కరింపబడితీర్మానింపబడ వలసియున్నవి. మనయదృష్టవశమున మనకు ధర్మరాజువంటి యగ్రాసనాధిపతిగారు లభించినందుకు మనమెంతయుకృతార్థులము. ఈ మోతీలాల్ నెహ్రూమహనీయుని దేశసేవయు, ఔదార్యబుద్ధియు,త్యాగశీలమును, శక్తిసామర్థ్యములును మీకు తెలియనివి గావు. అట్టివారు మనకు లభించుట మనయదృష్టము. కావున మీకాలమును వృథాపుచ్చక మీయందరి తరఫునను మన యగ్రాసనాధిపతిగారికి నా మనఃపూర్వకస్వాగతము నిచ్చుచున్నాను.

(కరతాళములు చెలరేగ అగ్రాసనాధిపతిగారిని
పుష్పమాలాలంకృతుని చేయుచున్నారు.)

అధ్యక్షోపన్యాసము.

నెహ్రూ— ఆర్యులారా, సోదర సోదరీమణులారా, మీరెల్లరు నాయెడలజూపిన గౌరవమునకు నేనెంతయు కృతజ్ఞుడను. మనమీమహాసభ యందుచర్చించ వలసిన విషయములనేకములున్నవి. నూతనసంస్కరణములను గూర్చి మనము చర్చింపవలసును. పంజాబు హత్యలు మననందరిని శోకాబ్ధిలో ముంచివేసెను. ఆ విషయమై తలుచుకొనునెడల ననేకవిషయములు జ్ఞప్తికి వచ్చుచున్నవి.

సీ॥ న్యాయంబుమరచి యెందరినో యకారణం
బుగ తుపాకులఁ జావమోదినారు
కనికరమించుకైనను లేక పసిపాప
లను, స్త్రీల, నవలీల దునిమినారు
పెద్దచిన్నలటన్న భేదంబువిడనాడి
పంతాన నవమాన పరచినారు
ఆయుధంబులు లేని యజ్ఞానులనుబట్టి
హీనవహనుల జేయించినారు

తే॥ గీ॥ న్యాయవాదులచేత నన్యాయముగను
కూలిపనులెల్ల జేయింపజాలినారు,
చదువుకొను చిన్నపాపలు జచ్చునట్లు
మండుటెండలో పదియారు మైళ్ళు ప్రతిది
నంబు నడిపించి, రిది దుర్భరంబుగాదె!

ఇంక నివి యవియని లెక్కింపరానివియు, నోటితో వక్కాణింపగూడనివియు, నెన్నియో యకృత్యముల నాచరించినారు. ఈవిషయమిట్లుండ మాంటేగ్యూగారు మనదేశమును సందర్శించినప్పుడే మనకేదియో నిచ్చెదనని వాగ్దానముచేసి తుదకిప్పుడీ మాంటుఫర్డుచట్టమును ప్రవేశపెట్టిరి.

మ॥ గనుడీ నూతనచట్టమొక్కటి ప్రయోగంబయ్యె, నేహేతువో
మనపై పూర్ణకటాక్షమో! యితరమా మాయో! ప్రభుత్వంబు ప
న్నిన తంత్రంబో! మరేమియో! మిగుల దుర్నీతిన్ దయన్ మాలి మి
న్ననె పాంచాలుర జంపినంచు మహావక్ర సాధ్యంబటంచెంచిరో! ॥

అవియన్నియు నిట్లుండ భగభగ మని మండు తీవ్రజ్వాలలపై నించుక చన్నీరు జల్లినట్లు సార్వభౌముని ప్రత్యేకవాత్సల్యము మనకు సమర్పింపబడియెనుగాని, మనపాంచాల పరాభవాగ్నిని మాత్రము జల్లార్పకుండె. సార్వభౌముడీ ప్రస్తావనగూడదలంచకుండుట కడుశోచనీయము. లోపల మంటపెట్టి యీపైపైపూతలు పూయుటవలన మనము సంతృప్తిజెందజాలము. కావున యీవిషయములన్నియు మీరు చక్కగా చర్చించి తీర్మానింప వలయును. నేనింక నెక్కువ కాలము బుచ్చుకొని మిమ్ము విసికించను. ఈమహాసభ నిన్న నేజరుగవలసియుండెను. గాని నిర్బంధవిముక్తులగు మన ఆలీసోదరులు, కిచ్లూ, సత్యపాల్ నాయకులుమున్నగు వారు సభకు వచ్చు నవకాశము గలిగించుటకై సభ నేటివరకు నిలుపబడినది. వారీసరికి వచ్చియుండవలసినదే. ఈలోపల మనము కార్యక్రమమును ప్రారంభింతము.

("జేయ్ ఆలీసోదరులకు జేయ్,, అను కలవరము)

నెహ్రూ—అరుగో వీరులు రానేవచ్చిరి.

(ప్రవేశము: షౌకతాలీ మహమ్మదాలీ సత్యపాల్ కిచ్లూ మున్నగు పాంచాలవీరులు)

[సభలో అత్యుత్సాహము- మితిలేని కోలాహలము- జేయ్‌శబ్దములు-]

షౌక—ఆహా! మరల నెన్ని దినంబులకు నాకీ మహావైభవమునందు పాల్గొను ప్రాప్తించు భాగ్యము లభించినది. కాంగ్రెసు మహాతల్లీ నీకిదే వందనములు- సోదరులారా మీ కివే నావందనములు-

శా॥ ఔరా! బోనున జిక్కుసింగములమై యల్లాడి యల్లాడి మే
మీరోజీ సభయందు పాల్గొనుటకై యేతెంచినామయ్యయో
క్రూరుల్ డయ్యరు జాన్సనాది ప్రముఖుల్ గోరంతయున్ జంకకే
మీ రాష్ట్రప్రజలన్ వధించిరట, మీరేరీతి వర్తింతురో॥

మామట్టుకు మేము సర్వమునకును సంసిద్ధులమై, దేశమాతృచరణ సన్నిధిని మాప్రాణంబులర్పింప సిద్ధముగానున్నాము. అఖండప్రఖ్యాతి కాలవాలమైన మన దేశగౌరవమునకు కళంకమేర్పరుచుటకన్న మరణమే మేలని నేను గట్టిగా తమనందరిని హెచ్చరించుచున్నాను.

మహ— మిత్రులారా, మీయందరికి మావందనములు.

తే॥ గీ॥ కాళ్ళుచేతులు బల్మిమైగట్టి, నోరు
మూసి, మమ్మిరువురనొక్క మూలద్రోయ
నూరకున్నాముగాని లేకున్న యెడల
ఈపరాభవాగ్ని నుంతేని సైపగలమె॥

కావున మన సోదరులగు పాంచాలురకు గలిగిన విపత్తులు తొలగించుటకు మాప్రాణము లర్పింప సిద్ధముగా నున్నాము. మాకు మరల మీతో గలసిమెలసి దేశసేవజేయు భాగ్యము లభించినందుకై యాపరమేశ్వరునికి మ్రొక్కుచున్నాను. (కరతాళములు)

నెహ్రూ—సోదరులారా, మీకు స్వాగతము. మహాజనులారా,

శా॥ "సింగంబాకటితో గుహాంతరమునన్ జేడ్పాటుమైనుండి మా
తంగస్ఫూర్జితయోధ దర్పనసముద్యత్క్రోధమైవచ్చు లీ
లన్" గారాగృహవాస ఖిన్నమతులుగ్రక్రోధులై యీసభా
రంగంబందునదూకు సోదరుల సంరంభంబు గన్గొంటిరే॥

(సభలో-"మరల-మరల" అను కేకలు)

అట్లయిన యింకను సులభశైలిలో జెప్పెదను వినుడు.

ఉ॥ ఆకలిగొన్న సింగము గుహాంతరమందున డాగిడాగి పెన్
జీకటినుండి బైటపడి చెచ్చెరగర్జనసేయుచున్ మహో
ద్రేకమనంబునన్ మదకరిప్రకరంబుపయిన్ భళీయనన్
దూకుగతిన్ చెఱన్ విడిచి దూకిరి సోదరులిర్వురల్లదే॥.

షౌకతాలీ మహమ్మదాలీ సోదరసింగములకిదే స్వాగతము-సోదరులారా, దయజేయుడు మహాజనులారా, యిప్పటికే చాల కాలాతీతమైనది. ఇంక సభాకార్యక్రమంబులకు గడంగవలె, నిన్న విషయనిర్ధారణసభలోనే చర్చచాలవరకు ముగిసినది. కావున మీరు విచారించి తీర్మానింపవలసియున్న విషయములెవ్వియనిన -

(1) మొట్టమొదటిది పంజాబు హత్యలను గురించిన తీర్మానము.
(2) రెండవది నూతన సంస్కరణచట్టమునుగురించి
(3) మూడవది సార్వభౌముని వాత్సల్యప్రకటననుగురించి-.

ఇందు మొట్టమొదటి తీర్మానమును జితేంద్రలాల్ బెనర్జీగారుపపాదింతురు

(కరతాళములు)

జితేం— అగ్రాసనాధిపా, అస్మద్దేశీయ సోదర సోదరీమణులారా, నేను మీయెదుట నుంచబోవు తీర్మానమీక్రింది విధముగా నున్నది:

"పంజాబులో జరిగిన ఘోరహత్యలకీసభవారు దుఃఖించుచు, అట్టి దురంతములకు కారణభూతులగు, ఛెలమ్సుఫర్డు ప్రభువుగారిని (వైస్రాయి) సర్ మైకేల్ ఓడ్వాయర్ గారని (పంజాబు గవర్నరు) డయ్యరు, జాన్సన్, ఓబ్రియన్ మొదలగు సైనికోద్యోగులను, తక్షణమేవారి వారి యుద్యోగములనుండి తొలగించి, వారిని న్యాయస్థానము యెదుటబెట్టి విచారింపవలయునని యీసభవారు తీర్మానించుచున్నారు." అయ్యా, యీ తీర్మానము భారతీయుల హృదయములలో రగులుకొనుచున్న క్రోధాగ్నిజ్వాలలో నూరవవంతు తీవ్రముగా గూడలేదు.

పంజాబులో జరిగిన ఘోరకృత్యములను మన అగ్రాసనాధిపతిగారివలనను శ్రద్ధానందస్వాములవారి వలనను మీరువినియే యున్నారు. వేయియేల! ఆముద్దులమూటగట్టు కుఱ్ఱని దివ్యసుందరవిగ్రహమును జూడుడు. అట్టినిరపాయకరమగు మోహనాకారుని పేల్చివేయుటకే మహామహునికి చేతులాడెనో.

(వేదికపైనున్న బాలునిపటముజూచి యందరు
"ఛీ-ఛీ-సిగ్గు-సిగ్గు" అనుచున్నారు.)

అయ్యా! ఆపసిపాపలను కలనల్ జాన్సన్ మండుటెండలో 16 మైళ్లు నడిపించుట యెంత ఘోరకృత్యమో మీకే తెలియును. ఇక పదుకొండు సంవత్సరముల బాలుడు ప్రభుత్వము వారిపై యుద్ధముచేయ సన్నిద్ధుడయ్యెనను నేరారోపణముమీద ద్వీపాంతరవాసమున కంపబడుట యెట్టి యాశ్చర్యకరమైన విషయమో మీరే యెఱుంగుదురు. జలియన్ వాలా హత్యయు ప్రాకించిన సందులోని యమానుష కృత్యములును మన తలకాయ కొట్టివేసి నలుగురిలో సిక మొగము చూపకుండ జేసినవి. కావున యీసందర్భములందు నాతీర్మానము అత్యవసర

మని నమ్మి మీరెల్లరు ఆమోదింతురని ప్రార్థించుచు నేనింత టితో విరమించుచున్నాను.

(కరతాళములు)

నెహ్రు—తరువాత బిపిన్ చంద్రపాల్ గారు తీర్మానమును బలపరచెదరు.

పాల్—అగ్రాసనాధిపా, ఆర్యులారా, నేనీతీర్మానమును సంపూర్ణముగా నామోదించుచున్నాను. ప్రభుత్వోద్యోగులచే పేల్చబడిన తుపాకులను, బాంబులకును, ఆహుతులైన వందలమంది పసిబాలురు, స్త్రీలు వగయిరాలకు వైద్యసదుపాయములైనను చేయింపనొల్లసి డయ్యరు దొరనిన్ని, చిన్నకూనల దయాదాక్షిణ్యము లేక మండుటెండలో నడిపించిన జాన్సన్ దొరనిన్ని, వీరియందరి చర్యల నిర్భయముగా నామోదించిన పంజాబు గవర్నరుగారగు ఓడ్వయర్ దొరనిన్ని, వీరియందరినియాదరించిన వైస్రాయిగారగు ఛెలమ్సుఫర్డు ప్రభువునిన్ని యింకను ఉద్యోగములో నుంచుట మనకు అవమానకరమును, బ్రిటీష్ సామ్రాజ్యప్రఖ్యాతికి భంగకరమును గావున యీ తీర్మానము ప్రకారము తక్షణమే యావరించవలెనని నొక్కి వక్కాణించుచు యింతటితో విరమించుచున్నాను.

(కరతాళములు)

నెహ్రు— బి. యన్. శర్మగారు తదుపరి యుపన్యసింతురు.

బి. యన్. శ—ఆర్యులారా, మీరు నన్నన్యథా తలంచక నాయుపన్యాసమును విందురని ప్రార్థించుచున్నాను: పంజాబుహత్యల విషయమై నాకును చాల విషాదము కలదు. కాని మనము అన్యాయముగా నిందారోపణ సేయగూడదు. ఈవిషయములో మనవైస్రాయిగారిలోప మేమియును లేదు. వారికి చాల విషయములు తెలియనే తెలియవు. కావున వారివిషయములో మనమేమియు తీర్మానింపరాదని నాప్రార్థన-

(సభలో నవ్వులు-అరుపులు-కేకలు)

నెహ్రు—మహాజనులారా! సమ్మర్దము చాలించినగాని పనిజరుగదు దయచేసి నిశ్శబ్దముగా నుండవేడెదను. శ్రీమోహన్ దాస్ కరమ్‌చంద్ గాంధిగారు తమ యభిప్రాయమునిచ్చెదరు.

(కరతాళములు)

గాం—అధ్యక్షుకా, మహాజనులారా, ఈతీర్మానము విషయములో నేనును రెండుముక్కలు చెప్పదలచినాను. దయచేసి విందురని ప్రార్థన. పంజాబు హత్యలకును దురంతములకును ప్రభుత్వోద్యోగులే కారణభూతు లనుటనిశ్చయము. వారే బాధ్యులని మనముగట్టిగా చెప్పవచ్చును. కాని అక్కడక్కడ మనప్రజలుగూడ దౌర్జన్యమునకు గడంగిరనుమాట మనమంగీకరింపవలయును. సత్యపాలు కిచ్లూగార్లను అరెస్టుచేసి పట్టుకుపోయినప్పుడు ప్రజలు గుమికూడి రైలువంతెన దగ్గర సిపాయిలపై రాళ్ళు రువ్విరి: ప్రకించిన సందులో మిస్ షెర్వుడ్ అను నామెనవమానపరచిరి. గవర్నమెంటు బ్యాంకు మొదలైన బంగళాలను తగులబెట్టిరి. ఇట్టిదౌర్జన్యమునకు ప్రజలక్కడక్కడ గడంగిరి. సత్యాగ్రహావ్రత విరుద్ధముగా వారాచరించిరి. కావున మనమందుకైమన పశ్చాత్తాపమును జూపి, ప్రభుత్వోద్యోగుల చర్యలను ఖండించుటన్యాయమని నాయభిప్రాయమని మనవిజేయుచు నింతటితో విరమించుచున్నాను.

(కరతాళములు)

నెహ్రు—తరువాత లోకమాన్య బాలగంగాధర తిలక్ గారుమాట్లాడెదరు.

(కరతాళములు చెలరేగ)

తిలక్—అగ్రాసనాధిపా, మహాజనులారా, తీర్మానముపై యిదివరకే చాలామంది చర్చించియుండిరి. అవిషయములో నేనెక్కువ జెప్పుట అనవసరము. ప్రపంచములో నెచ్చటను ఇట్టిఘోర కృత్యములు మనము విని యెరుంగము. మనదేశములో పూర్వము మహమ్మదీయులు గూడ నిట్టి దురాగతము లెన్నడును జేసి యెరుగరు కావున యీ విషయములో మన మెంత మాత్రమును వెను దీయుట యవమానకరము. గాంధిగారు న్యాయదృష్టితో మీకొసంగిన సలహాను వినియేయున్నారు. మనవారి దౌర్జన్యమునకు మనము పశ్చాత్తాప పడవలెనట. వారును మనుష్యమాత్రులే. వారిని పెట్టిన బాధలకు వారామాత్రము శాంతముగా ప్రవర్తించుటయే చాలసమంజసము. ఇంకనంతకన్న వారికెక్కువ సహనముండుట దుర్లభము. కావున మనము వారికై విచారింప నవసరములేదు. కాని మనలో కొంతమంది దానివిషయమై పట్టుదలపెట్టుటవలనను, దానివలన మనకేమియుహానిలేదు గావునను మనముగాంధిగారి సూచన నంగీకరించి, యేకగ్రీవముగా తీర్మానము నామోదించుటుచితము: నామిత్రులగు జితేంద్రలాల్ గారును, పాల్ గారును గూడ నిందుకంగీకరింతురని తలంచెదను.

జితేం & పాల్—మే మంగీకరించుచున్నాము.

తిల—మంచిది. కావున తమరెల్లరీ తీర్మానము నంగీకరింతురని ప్రార్థించుచున్నాను.

నెహ్రూ—సభ్యులారా, యీతీర్మానము నంగీకరించు వారందరు చేతులెత్తెదరని ప్రార్థించుచున్నాను.

(చాలమంది యెత్తుదురు)

వ్యతిరేకు లెవరైనయున్నచో తెలుపుడు.

(కొద్దిమంది యెత్తుదురు)

ఈ తీర్మానము అధిక సంఖ్యాకులచే నామోదింప బడినది.

(సభలో మితిలేని కోలాహలము, కరతాళములు)

సోదరులారా, ఇప్పటికే చాల కాలాతీతమైనది. ఇంకను రెండు తీర్మానములుగలవు. కావున త్వరలో తమరు ముగించవలెను. శ్రీబిపిన చంద్రపాల్ గారు సంస్కరణముల తీర్మానమును ఉపపాదించెదరు.

(కరతాళములు రేగ)

పాల్—అధ్యక్షకా, మహాజనులారా నేను తమ యెదుటనుంచబోవు తీర్మాన మీవిధముగనున్నది.

"నూతనముగ మనదేశమునకు మాంటేగ్యూ ఛెమ్సుఫర్డుగార్ల పేరట ప్రసాదింపబడిన సంస్కరణచట్టము మనకు ఆశాభంగకరముగను అసంతృప్తికరముగను, అసంపూర్ణముగను (Disappointing, unsatisfactory and inadequate) ఉన్నదనిరూఢిగా దెల్పుచు, ఈచట్టమును బహిష్కరించవలయునని యీసభవారు గోరుచున్నారు."

ఆర్యులారా, ఈవిషయములో నేనెక్కువగా చెప్పనక్కరలేదు. మనకు స్వరాజ్యప్రాప్తికి మూలాధారమగు మనస్వశక్తినే యీ సంస్కరణములు నిరాకరించుచున్నవి. ఈసంస్కరణముల ప్రకారం అనుసరించి మన సమర్థతను దెలుపుకొన్న యెడల, ఇంకొక పదిసంవత్సరములకు మరియొకచట్టమును ప్రవేశపెట్టెదరట! దీనియర్థము మనమిప్పుడు స్వరాజ్యమునకు తగియుండలేదని రూఢియగుచున్నది. అట్టిచట్టము మనమంగీకరించుట మనయాత్మహత్య జేసికొనుటయే. మాంటేగ్యూగారు వచ్చి కొండంత వాగ్దానముచేయ, నెంతోయాశబెట్టికొనియున్న మనకీస్వల్పహక్కులు ఆశాభంగమునుగలిగించినవి. 30 సంవత్సరములబట్టి కాంగ్రెసుసభలలో తీర్మానించుచుండినను, లోకమాన్యుడు మొదలగు నాయకాగ్రగణ్యులు సీమకేగి మొఱబెట్టివచ్చినను తుదకు మనకీయల్ప

సంస్కరణములు అసంతృప్తికరము. పైపెచ్చు యీనూతన చట్టమునను సరించి గవర్నరుల యొక్కయు వైస్రాయి యొక్కయు అధికారము హెచ్చైనది. మన శాసన సభలలో ఇంకా నలుగురు సభ్యుల సంఖ్య హెచ్చగుట తక్క నరేమియు లభించలేదు. ఆర్థిక స్వాతంత్ర్యమూ శూన్యము - సైనిక స్వాతంత్ర్య మంతకన్న శూన్యము- చివరకు ముద్రణా శాసనము, రౌలతు బిల్లు మొదలగు ఘోర శాసనము లేవియు సంతరించలేదు కావున ఈచట్ట మసంపూర్ణము, ఈ విషయము లన్నియు గమనించి యీతీర్మానము సంపూర్ణముగా నంగీకరించెదరని వేడుచు విరమించు చున్నాను. (కరతాళములు)

నెహ్రూ—సత్యపాలుగారితీర్మానమును బలపరచెదరు. (కరతాళములు)

సత్య—ఆర్యులారా, నేనీతీర్మానమును బలపరచు నావశ్యకత యేమియు నున్నట్లు గనపడదు. మేమనుభవించిన కటికి కష్టములే మీకు సాక్షి. మా దేశమున ప్రవహించు రక్తప్రవాహములింకను ఆరకముందే, ఈ పాంచాలమునందు నిరాయుధులును నిరపరాధులును అగు జనులను పలుబాధల బెట్టిన హస్తముల రక్తమింకను మాయకముందే, వాటికన్నిటికి కారణభూతులగు ప్రభుత్వము వారిచ్చిన సంస్కరణము నెట్లంగీకరింతురో మీరేయూహించుడు. ఈ రెండుమాటలతో నేనీ తీర్మానమును బలపరచుచున్నాను.

నెహ్రూ—తరువాత మదనమోహన మాలవ్యా గారుపన్యసింతురు.

మాల—అధ్యక్షులారా, మహాజనులారా, నేనీతీర్మానము విషయములో కొన్ని విషయములు జెప్పనెంచితి ప్రభుత్వము వారు మనకిచ్చిన సంస్కరణములు సంతృప్తికరముగాను, సంపూర్ణముగాని కావని నేనును అంగీకరించెదను. కాని మునుపటికన్న ఈనూతనచట్టమువలన మనకెక్కువ హక్కులు లభించినవనుటకు సందియము

లేదు. శాసనసభలలో మనప్రాతినిధ్యము హెచ్చినది. మంత్రులు మనవారేయుందురు. కావున నీసంస్కరణముల నుపయోగించుకొని పైహక్కులకు పోరుట సమంజసమని తమకు మనవిచేయుచున్నాను.

నెహ్రూ—బిసెంటుగారు తదుపరి యుపన్యాసమిచ్చెదరు.

బిసెం—అధ్యక్షులారా, మహాజనులారా, ఈతీర్మానమునుజూడ నాకు వింత యగుచున్నది. ఇప్పటి కెన్నియో సంవత్సరములనుండి నిరంతర కృషి సలిపి సలిపి తుదకు స్వరాజ్య సోపానమగు నీ సంస్కరణ చట్టమును బహిష్కరించెదమనుట హాస్యాస్పదముగానున్నది. మేమందరము మాచెమటగార్చి కృషిసల్పి యీచట్టమును సాధించినాము. మాజీవితకాలములో స్వరాజ్యమును కండ్లజూతుమను ప్రతిన నెగ్గించుకొన్నాము. కావున తమరందరు ఈతీర్మానము నంగీకరింపక ప్రభుత్వమునకు సహాయముచేసి, ఈ చట్టమును జయప్రదముగా సాగింతురని ప్రార్థించుచున్నాను.

నెహ్రూ— లోకమాన్య బాలగంగాధర తిలక్ గారు ఆఖరు ఉపన్యాసమిచ్చెదరు.

(కరతాళములు చెలరేగ)

తిలక్— అగ్రాసనాధిపా, దేశీయసోదర సోదరీమణులారా, ఈతీర్మానములో నిదివరకే చాలచర్చ జరిగినది. నామిత్రులగు పాల్, మాలవ్యాగార్ల నిరువురను సమాధాన పరుపగలిగితిని. సంస్కరణముల విషయమై రెండు ముక్కలు జెప్పి తదుపరి నా తీర్మానమును తమ యెదుట బెట్టెదను. ఈసంస్కరణ చట్టములు మన స్వరాజ్యమునకు మొట్టమొదటి మెట్టట. మనకు స్వరాజ్యము నొక్కసారిగ ప్రసాదింపక ఒక మెట్టు తర్వాతనొక మెట్టు మన నెక్కింతురట. ఒకేసారి స్వరాజ్యసౌధమును మన మెక్కలేమట. ఈ మొదటిమెట్టుపైన నెక్కి యచ్చటపది యేండ్లుకూర్చు

నిక తర్వాత రెండవమెట్టెక్కింతురట. ఈవిషయములన్నియు విచారించునెడలయీనూతనచట్టముపై మనకసహ్యము పుట్టును స్వరాజ్యముమనకీరోజునసే యియ్యసక్కరలేదు ఇన్నిసంవత్సరములలోయిచ్చెదమని వాగ్దానముచేసిన చాలును, వారాపనినైననుచేయనెల్లరు. ఇక నీతీర్మానవిషయములో నాముఖ్యాభిప్రాయము నొసంగెద. మనమీసంస్కరణముల నంగీకరించినను నంగీకరించకపోయినను మననెత్తిపైవారు బలవంతముగాప్రవేశపెట్టుమాట నిజము. కావున మనమీసంస్కరణములయందు ఎంతవరకుమన కుపయోగపడునో అంతవరకుపయోగించుకొని మిగిలినదానిని ప్రతిఘటించవలయును. కావున "యీ సంస్కరణచట్టము మనకు ఆశాభంగముగను, అసంతృప్తిగను, అసంపూర్ణముగను ఉన్నదని చెప్పుచు ఈసంస్కరణములు సత్వరస్వరాజ్యప్రాప్తికి తోడ్పడునట్లుపయోగించుట యీసభవారి యభిప్రాయము" అని నేనుసవరించి యీతీర్మానమును తమ యంగీకారమునకు సమర్పించుచున్నాను. నామిత్రులగు పాల్, మాలవ్యా మొదలగువారుగూడ నంగీకరింతురని వేడుచు నేను విరమించుచున్నాను.

(కరతాళములు)

పాల్— మహాజనులారా, లోకమాన్యుడు చేసిన సవరణను నేనంగీకరించుచున్నాను.

(కరతాళములు)

నెహ్రు— అట్లయిన యీతీర్మానమునకు వ్యతిరేకు లెవరైననున్నచో తెలియ జేయవేడెద.

(ఇద్దరు ముగ్గురు మాత్రము చేతులెత్తుదురు.)

మిగిలినవారందరు అంగీకరించితిరా ?

(సభలో అందరు, అందరు,)

తీర్మానము చాలమందిచే నామోదింపబడినది. ఇకనొక్క తీర్మానముమాత్రమున్నది. ఆవిషయములో నాయకులందరు ఇదివరకే నొకవిధముగా నిశ్చయించిరి. కాలాతీతమగుటచే ఆతీర్మానమును నేనుమీయెదుట బెట్టెదను. తీర్మాన మీక్రింది విధముగానుండును. "సార్వభౌముని వాత్సల్యప్రకటన కీసభవారు తమ యభివందనముల నర్పించుచు, పంజాబు దురంతములను గూర్చి వారు పశ్చాత్తాపమునైనను జూపింపనందులకు చింతించుచున్నారు" నిజముగా సార్వభౌమునిదయకు వందనము లర్పింపవలసినను, పంజాబు విషయములలో తన యభిప్రాయ మీయనందులకు మనము చింతించవలసియున్నది. ఇకనీతీర్మానముతో యీఅమృతసరసభముగిసినది. తమరందరు సావకాశముతో కార్యక్రమము ముగించినందులకు తమకు నా మనఃపూర్వక వందనములర్పించుచు నీసభనింతటితో ముగించుచున్నాను.

కరతాళములు, జేయ్‌శబ్దములు.

(తెరపడును.)

---

౩ వరంగము.

హంటరుకమిటీ విచారణ.

హంటరుప్రభువు [అధ్యక్షుడు)-పండితజగత్ నారాయన్ సేతల్వాడ్, అహమద్ ఖాన్, మరినలుగురు ఐరోపియన్ సభ్యులును.

హంట— మిత్రులారా, పంజాబులోజరిగిన అల్లరులవిషయములో న్యాయవిచారణసేయుటకై ప్రభుత్వమువారు మనను నియమించిరనువిషయము మీకెరింగియేయున్నారు. ఈవిచారణసంఘములో పండితజగత్ నారాయణ్, శ్రీసెతల్వాడ్, అహమ్మద్ ఖాన్

అను నీముగ్గురు భారతదేశీయులు గూడనుండుట చాలమంజసముగానున్నది. వారిసాయముచే మనపనినవలీలముగా ముగింపనవ్చును. చిల్లరసాక్షులవిచారణ తదుపరిసేయదగును గాన, ప్రస్తుతముడయ్యరును విచారించుదము. సేవకా, డయ్యరును గొనిరమ్ము.

[ప్రవేశముడయ్యరు. వచ్చిబోనులోనిలువబడును]

హంట—నీపేరేమి?

డయ్యా—నన్నుడయ్యరందురు.

హంట—జలియన్ వాలాతోటలో మనుష్యులను కాల్చినది నీవేనా ?

డయ్యా—అవును నేనే.

హంట—వారేమినేరమును చేసిరి ?

డయ్యా— అమృతసరములో సభలెవ్వరును జరుపగూడదని నేనుచాటించితిని. వీరునాయాజ్ఞనుల్లఘించిసభజరిపిరి. కావునవారినందరిని నేనువధించితిని.

సెట—నీప్రకటనవారందరు వినియుందురనినీవుతలచితివా?

డయ్యా— చాలామంది వినియుండకపోవచ్చును.

సెట—అయితే విననివారుండుటుగాన వారిని వెళ్లిపొమ్మనిచెప్పుట మీకుతోచలేదా?

డ— అప్పుడునాకు తోచలేదు. నాయాజ్ఞనుల్లంఘించిరనిమాత్రము నేను గ్రహించితిని.

జగత్—నీవాతోటలోనికి పోవుసరికి వారేమిచేయుచుండిరి ?

డ—వారిమధ్య నెవ్వరో ఒకరు నిలుచుని ఉపన్యాసము నిచ్చుచున్నట్లుండెను.

హం—నీవచ్చుటికి పోవుటతోడనే యేమిచేసితివి ?

డ—తుపాకుల కాల్చుట మొదలుపెట్టితిని.

సె—వెంటనే మొదలుపెట్టితివా ?

డ—తక్షణమే మొదలుపెట్టితిని. నేను వెళ్ళిన ముప్పది క్షణములలోననేకాల్చుట మొదలు పెట్టితిని.

జగత్—నీవాపనిని జేయునప్పటికి సైనికశాసనము ప్రవేశపెట్టలేదుగదా, నీవట్టి తీవ్రకృత్యమును జేయుటకు పూర్వము కమీషనర్ గారిని విచారించుటమంచిదని నీకు తోచలేదా?

డ—కమీషనర్ గాని డిప్యూటీ కమీషనరుగాని ఆసమయమున నచ్చుటలేరు. నాసైనిక సాంప్రదాయము ననుసరించి వెంటనే కాల్చుటయే నావిధియని నేను నిశ్చయించుకొంటిని.

హం—తుపాకుల కాల్చుటలో నీయుద్దేశము వారిని తరిమివేయవలయుననియా!

డ—కాదు. వారు వెళ్ళిపోయేవరకు కాల్చుదమనియే.

హంట—నీవు వెళ్ళుటతోడనే వారు పారిపోవసాగిరా ?

డయ్యా—అవును.

సే—అప్పుడు నీవు కాల్చుట నాపితివా?

డ—లేదు. ఇంకను కాల్చుచు, వారిని తరిమితిని.

జగత్—నీవెంతసేపు కాల్చితివి ?

డ—పది నిముషములు

సేత—అప్పుడెందు కాపితివి, ?

డయ్యా—మందుగుండు సామానాఖరగుటచేత కాల్చుట నాపితిని.

హంట—చాలు—చాలు—ఇకనీసాక్ష్యముచాలును.

(డయ్యరు నిష్క్రమించును)

సేవకా, సత్యపాల్ కిచ్లూ, దునిచంద్ అనువారిని పిలుచుకొనిరమ్ము.

(సేవకుడు నిష్క్రమించును)

(సీ-పునఃప్రవేశము)

సేవ—అయ్యా, వారు రామని చెప్పి, యీ జాబు నంపిరి.

(జాబు చేతికిచ్చుచున్నాడు)

హాంట—(జాబుచూచుకొని) మిత్రులారా, సత్యపాలు, కిఛ్లూ, దునిచంద్ గార్లీ జాబును పంపిరి, మీకు చదివి వినిపించెదను —

"అయ్యా. మీ విచారణసంఘము మా దేశీయులచే నెన్నుకొనబడినది కాకపోవుటచేతను, మా కాంగ్రెసు తరపున యేర్పడిన ఉపసంఘమువారు కోరిన ప్రకారం ఖైదీలను జామీనుపై విడుదల చేయించుటకు పంజాబు దొరతనము వారంగీకరింపక పోవుటచేతను, మేమెవ్వరమును మీ యెదుట సాక్ష్యము నియ్యజాలమని దెలుపుటకెంతయు చింతిల్లుచున్నాము." సత్యపాల్ - కిఛ్లూ - దునిచంద్ వగయిరాలు సంతకము చేసిరి.

సరి. సేవకా, ఖైదులో నున్న వారినిరువురిని గొనిరమ్ము.

(భటుడుపోయి, సంకెలుతో నున్న యిరువురు ఖైదీలను పట్టుకువత్తురు)

హాంట—మిమ్మెందుకు ఖైదులో వేసిరో దెలిపెదరా?

1 వ-ఖ—మేము మీ సంఘము యెదుట నేమియు జెప్పము.

హాంట—ఎందువలన?

2 వ-ఖ—మీరు మా దేశీయులచే నెన్నుకొనబడిన వారు కాకపోవుటచేతను, మా కాంగ్రెసు తరఫు విచారణసంఘము కోరిన ప్రకారము మమ్మందరిని విచారణకాలములో విడుదల చేయుటకు ప్రభుత్వమువా రంగీకరించుటచేతను.

హాంట—మీరు ముమ్మాటికీ సాక్ష్యమియ్యరా?

1 వ-ఖ—ఇయ్యము. ముమ్మాటికి యియ్యము.

హాంట—అట్లయినపొండు. సేవకా, వీరినిగొనిపోయి, కలనల్ జాన్సన్ గారిని పిలిచిరండు. (సేవ-ఖయిదీలు నిష్క్రమించిరి......)

మిత్రులారా, దేశీయులీ బహిష్కార మవలంబించక మనకు తోడ్పడిన బాగుండెడిది.

(ప్రవేశము-జాన్సన్)

హాంట—నీవేనా కలనల్ జాన్సనువి?

జాన్సన్—అవును.

హాంట—డి. ఎ. వి. కాలేజి విద్యార్థులు మొదలగువారిని శిక్షించినది నీవేనా?

జాన్సన్—అవును నేనే?

హాంట—నీవెందుకట్లు చేసితివి?

జాన్స—వారి కాలేజీగోడపై నంటించిన నోటీసును వారిలో నెవరో చించి వేసినందుకు.

సెట—ఎవరో ఒకరు చేసిన అందరిని యెందుకు శిక్షించితివి?

జాన్స—జవాబుదారీ వారియందరిపై నుంచుటబట్టి.

సెట—కాలేజిలో నున్న వారందరిని అరెస్టు చేసితివా?

జాన్స—ఆ. ఆ ఆవరణములో గనపడిన ప్రతిమగవాడిని అరెస్టు చేసితిని

సెట—ఆ కళాశాలలోని 500 మంది విద్యార్థులను ఉపాధ్యాయులను గూడ మండుటెండలో మూడుమైళ్ళు నడిపించితివా?

జాన్స—అవును, నడిపించితిని.

సెట—అయ్యా, మీరు చేసిన పని న్యాయము ధర్మము, అనియేనా మీ తలంపు?

జాన్స—అవును, నిస్సందేహముగా, నేనప్పుడును ఇప్పుడును గూడ నట్లే దలచుచుంటిని. వారినట్లు శిక్షించు సమయమునకై నేను వేచియుంటిని.

సెట—అంటే, సైనిక శాసనము యొక్క ప్రతాపమును జూపించుదమని యెంచితివా?

జాన్స—అవును. వారిక్షేమమునకే నేనట్లుచేసితిని. నాకుతరుణము చిక్కుటతోడనే నేనాతరుణము నుపయోగించితిని.

సెట—అట్లయినవారిని మండుటెండలో నడిపించుటవలన నీవు నీయధికారమును చక్కగా చెలాయించితి ననుకొందువా?

జాన్స—నిశ్చయముగా అవుసరమైనయెడల రేపుమరల నట్లేచేయ సిద్ధముగా నున్నాను.

సెట—అయ్యా, మరల మిమ్ముప్రశ్నించెదను. ఇట్లు మీరుచేయుట వలన ప్రభుత్వముపై వారికి ద్వేషముపెరుగునని మీకుతోచ లేదా?

జాన్స—నేనట్లనుకొనను. ఏలననిన వారిలో రాజద్రోహ మిదివరకే చాల పెచ్చుపెరిగియున్నది. కావున యింకనెంతశిక్ష జేసినను వారింతకన్న నెక్కువచెడిపోరని నాకుతెలియును.

సెట—అయ్యా మీసాక్ష్యమిక చాలును.

హంట—అయితే, రాజద్రోహము దేశములో బాగుగ నాటుకొని యున్నదనియేనా నీతలంపు.

జాన్స—అవును. పంజాబుఅల్లరులకాలములో ప్రజలు ప్రభుత్వము పైకి యుద్ధమునకు సంసిద్ధులైరనుటలో సందియము లేదు.

హం—నీసాక్ష్యమికచాలును.

[జా॥ నిష్క్ర:]

హం—మిత్రులారా, విచారణయావత్తుపూర్తియైనది. ఇక మన నివేదికమును ప్రసాదింపవలయును. నేనువ్రాసినది తమయంగీకారమునకు సమర్పించెద. ఈక్రిందివిధముగానుండును,

"పంజాబుదేశములో రాజద్రోహము పెచ్చుపెరిగియున్నదనుటకు సందియము లేదు. ప్రజలు తిరుగబాటుచేసిరని చెప్పవచ్చును అట్టిసందర్భములలో సైనికశాసనము అత్యవుసరము. డయ్యరు జాన్సుగారలు కొన్నికొన్నిచోట్ల లోపములుచేసినను మొత్తముమీద వారివిధిని వారుచక్కగా నెరవేర్చిరి." ఇంతవరకు మీరంగీకరించుచో తరువాత దెలిపెదను.

సెట—ఇప్పుడు మీరు తెలిపినవిషయములో మేముభిన్నాభిప్రాయము గలిగియున్నాము. దేశమున అరాజకము ప్రబలియున్నదనియు ప్రజలు తిరుగబాటుచేసిరనియు, డయ్యరుజాన్సనుల కృత్యములు సమంజసములనియు మేమంగీకరింపము.

జగత్—నేనును అట్లేదలచుచున్నాను.

అహమ్మద్—నేనును అట్లే దలచుచున్నాను.

హంట—మిగతావారి యభిప్రాయమేమి?

మిగతానలుగురు—మీరువ్రాసినదానిని మేమంగీకరించుచున్నాము.

హంట—అట్లయిన అధికసంఖ్యాకులచే నామోదింపబడినది.

సెట—అట్లయినయెడల మాభారతీయులము ముగ్గురము వేఱొక నివేదికమును ప్రసాదింతుము. (నిష్క్రమింతురు)

(తెరపడును.)

---

4 రంగము.

కాంగ్రెసుకమిటీ విచారణ.

గాంధి (బారిష్టరు) దాస్ (బారిష్టరు) ధియాబ్జీ (హైకోర్టుజడ్జి) జయకార్ (బారిష్టరు) మాలవ్యా (సామ్రాజ్యశాసన సభాసభ్యుడు) పాంచాలమాతను విచారింతురు.

మా—ఆహా, మిత్రులారా, ఈవిచారణను, మనమిక చేసిభరింపజాలము. అంతులేనిసాక్ష్యము లభించినది. ఇకపాంచాలమాత జెప్పువిషయములు బయటబడినకొలది కడుపుదహించుకొని పోవుచున్నది.

ఉ॥ సాంతముగా విచారణను సల్పకముందె యిదేమిచిత్రమో!
వింతలువేనవేలిపుడు వెల్వడె, నాంగ్లజనంబులెంతొ ధీ!
మంతులు న్యాయమూర్తులను మాటలయందు నిజంబుదేలె నే
దింతటి వైపరీత్యమిలనొందు కిరాతులమధ్య నేనియున్॥

పాంచాలమాతా, కాసిమ్ము. ఓపికతో యింకకొన్ని విషయములు, విచారించెదము.

పాం-మా — అయ్యా! కిరాతులలో పుట్టుకింత విపరీతముండునా!

సీ॥ చేతులెట్లాడనో స్త్రీలవస్త్రములొల్చి
చెప్పరాని పనుల చేసినారు
గుహ్యరంధ్రమునందు తుయోగ్రయునగ
కర్రిజొప్పించి చోద్యంబుజూచినారు
ఆరేండ్ల బాలుడే యాలంబునపకట్టి
చనుచు ద్వీపాంతరమంపినారు
యుత్సాహభరితులౌ యువకులెందరినో
మరలకోలుకొనకుండ సలిపినారు

తే॥ గీ॥ కొడుకుల రణంబుకంపసి గోబసింగు
వంటితండ్రులెందరినో చెప్పంగరాని
యిడుమల బెట్టి రిటువంటి వెన్నొగలవు
తలుచుకొను నెడ గుండెబ్రద్దలయిపోదె॥

ధియా — అబ్బబ్బ, ఇకమేమీ విచారణ చేసితాళగలుగునట్లు గనపడదు. పాంచాలమాతా, యికసాక్ష్యము చాలును.

పాం-మా — అయ్యా, ఇప్పుడు నేను మనవిజేసిన విషయములు అసలు విషయములలో సహస్రాంశముగూడ లేవు.

జయ-అమ్మా —

తే॥ గీ॥ ఈవిచారణ మేమింక నెక్కువగను
నేయనొల్లమధికముగా సేయుకొలది
విని భరింపగజాలము, వేన వేలు
ఘోరకృత్యముల్ దిగుచుండె గుండెలదర॥

దాస్ — మిత్రులారా నాకొక్క అచ్చెరువు పొడచుచున్నది.
ఇట్టివిపరీతకృత్యము లిదివరకు ప్రపంచములో నెప్పుడైనను జరిగెయుండెనాయని నా కనుమానము

తే॥ గీ॥ దగ్గులకు పచ్చిదొంగలు దయనువీడి
గొంతుల తడిగుడ్డలుజుట్టి గోసిరంచు
జెప్పుకొందు రాఘవులు దాక్షిణ్యమించు
కేని లేకుండ వేళ్ళకు నూనెగుడ్డ
లంటజుట్టి కాల్చిరనుచు వింటి మిట్టి
వుండెనేమొ, యీపంజాబుదుండగముల
వినికనియెఱుంగమక్కటా! పృధ్వినెపుడు॥

ఆహా! యీదెబ్బతో దేశము అతఃపాతాళమున కంటిపోవును. మరల నెప్పటికి కోలుకొనునోగదా.

గాంధి — మిత్రులారా, మీరావిషయములో విచారింపదగదు. కష్టము లెప్పుడును సుఖములకు సింహద్వారములు. ఈపాంచాలపరాభవము, ఈపంజాబుదుండగములు ఆరని యగ్నిహోత్రమై మనదాశ్యబంధముల దహించివేయును. మనము తయారుచేసిన పంజాబుదుండగముల నివేదికము ప్రతిభారతీయుని హృదయమునందును గలయభిమానాగ్నిని ప్రజ్వలింపజేసి జాతీయ గౌరవమును గాపాడును. ఈనివేదికము జగత్తంతయు నలుదిశలువ్యాపించి బ్రిటీష్ ప్రభుత్వమువారి ప్రఖ్యాతికి భంగకరమైవారి నిరంకుశత్వము నడగించును.

శా॥ ఈపాంచాల పరాభవాగ్నిధర నేయేప్రాంతముల్ ప్రాకి యీ
పాపంబంతయు వెల్లడించి, ప్రభుసప్రఖ్యాతిపాల్జేసి, హిం
దూ పూర్ణాళిహృదాంతరాళములయందున్ తీవ్రరోషాగ్నియై
వ్యాపించున్ వడిజేరవచ్చును స్వరాజ్యద్దివ్య సోపానమున్॥

మరియు,

తే॥ గీ॥ ఈపరాభవ తీవ్రవాగ్ని యెన్నటికిని
యారిపోవదు మనయంతరాత్మలందు,
రగులుకొని రగుల్కొనియు నిరంకుశాధి
కార మనుచెత్త నంతయుఁ గాల్చివేయు॥

కావున సోదరులారా, మీరీపంజాబు దురంతములకై దుఃఖింప వలదు. అనాదినుండియు వీరమాతయై భరత ఖండమునకెల్ల మాణిక్యమై విరాజిల్లు నీపాంచాలమాతకు గల్గిన విపదాంబుధి పొంగి పొంగి పొర్లి, యీ మనపైగల నిరంకుశాధికారమను పాపమును కడిగి వేయును. ఓపాంచాలమాతా, నీకుగల్గిన కష్టముల వలన భరతమాతకు సుఖము గలుగనున్నది. కావున నీవింక నిశ్చింతనుండుము: ఈముప్పది మూడుకోట్లు భారతీయులును దృఢనిశ్చయులై మనపాంచాల మాతకు గలిగిన పరాభవ మంతరించువరకును, అట్టివిపరీతమికముందు సంభవింపకుండుటకత్యావసరమైన స్వరాజ్యప్రతిష్టలభించు వరకును, నిద్రింపక నిరంతరకృషి జేయుచుండవలెను. ఈదీక్షకై కాని మనమందర మొక్క విషయమును మాత్రము గమనించవలయును.

మ॥ అసహాయోద్యమ మొక్కటేమనకు ప్రాణాధార మింకన్ స్వశ
క్తి సహాయ్యంబెగలట్టి దిక్కొరులకున్ గేల్మోడ్చిభిక్షాటనం
బసలేగూడదు, జన్మహక్కగు స్వరాజ్యప్రాప్తి గాంచంగ మా
నసమందొక్కటె దీక్షబూనుకొని శాంతంబొప్పవర్తింపుడీ!

అట్లొనర్చితిమేని

చ॥ త్వరితమెభారతాంబకు స్వతంత్రసుఖంబు లభించుగావుతన్
సరసమతిన్ ప్రభుత్వము ప్రజాపరి పాలన సేయుగావుతన్
ధరణి నిరంకుశత్వము వినాశనమొంది స్వరాజ్యమబ్బెడున్
పరమ పవిత్రవంతమగు భారతజాతికి భద్రమయ్యెడిన్

మిత్రులారా, మనమందరము గలసి భారతమాతకొక్కసారి మంగళపుష్పముల జల్లుదమురండు.

—• మంగళము •—

ఇంగ్లీషునోటు.

శ్రీలతల్లి భవతుమంగళం
సురత్నగర్భ మాతృభూమిభవతుమంగళం॥
హిం-దూ-మా-తా
ధీరమహా-పూరుషులా-ధారులు నీ-పై
ధీ రా-శూ రా-వీ రా-ఈ
కాలహరణ-మేల కరుణ-నేలుతరుణ- మో
ధరణీ-తరుణీ-వర నా-రీ
శ్రీభారతి-మాభాగ్యమ-యీభూమిమణీ
హై[illegible]-దవజననీ-సుం-దరధరణీ
సురనదిధర-వరగిరిభర-ధరసురుధర
హిం-దూ-మా-తా
[illegible]క్తిమార్గదర్శినీ-దివ్యముక్తిదాయకీ
ధరిత్రి! శ్రీలతల్లి భవతుమంగళం॥

(తెరపడును.)

ఇది శ్రీవత్సగోత్రపవిత్రదామరాడ్వంశ శ్రీరంగ
మాంబా గోపాలకృష్ణ వరపుత్రీ పుండరీకాక్ష
నామధేయ ప్రణీతంబైన పాంచాల
పరాభవమను నాటకము నందలి
అయిదంకములు సర్వము
సంపూర్ణము.

శీఘ్రమే స్వరాజ్యప్రాప్తిరస్తు.
సర్వేజనాస్సుఖినో భవంతు.

తప్పొప్పుల పట్టి.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
5	8	వీరిమాత	వీరమాత
5	11	సన్నుబడియె	సన్నబడియె
6	20	ఆరయ	అరయు
10	7	యందలి	యందరి
10	12	కష్టములన్ని	కష్టములనన్ని
10	1[illegible]	యాల	యాగ
11	4	బెట్టి	బెట్ట
11	21	మధ్యము నెన్న	మధ్యము నెన్న
13	22	కొట్టైన	కొట్టైన
15	13	గూద	గూడం
17	7	ఘనులు	ఘనులు
21	12	వర్తకులు	వర్తకుల
27	6	అల్పశిరి	అల్పపుసిరి
27	8	దేశస్థితి	దేశదుస్థితి
28	11	నెరిగి	లెరిగి
32	7	వీర	మావీర
32	9	ప్రిభ్వులిటు	ప్రభువిటు
42	11	బిల్త్వెదనువీర	బిల్తువీరులు
42	12	విన:డీ	వినుడీ
45	2	తనీ	తనం
52	4	నైజపతా	నైజప్రతాప
59	6	కింపుము	కింపుము భరింపజాల
75	10	మీరాష్ట్రి	యీరాష్ట్ర[illegible]
75	19	పరాభవాగ్నిసుం	పరాభవవెంక[illegible]

28962

END OF
TITLE